


తెలుగు వార్త వార పత్రిక

RNI : APTEL/2006/16523

# సత్తెనపల్లి న్యూస్

సామాజిక హితం | ప్రజాప్రగతి

సంపుటి : 21 | సంచిక : 33 | 17.8.2026 నుంచి 23.8.2026 | పేజీలు : 8 | వెల రూ. 3 | amf24x7news@gmail.com | ఎడిటర్ : షేక్ అబ్దుల్ గౌస్ అలీ

**విలేకరులు కావలెను**

సత్తెనపల్లి న్యూస్ తెలుగు వారపత్రికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్ ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.

సంప్రదించాల్సిన మొబైల్ నంబర్

9581146699

## భారత్... ఇక చిన్న కలలు కనదు!



- వందేమాతరం సాక్షిగా.. వికసిత్ భారత్ సంకల్పం
- ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన ప్రధాని మోదీ..
- స్వయం సమృద్ధి, ఇంధన భద్రత, సెమీకండక్టర్లపై ప్రత్యేకంగా దృష్టి
- ఎర్రకోటపై త్రివర్ణం.. మోదీ నోట అభివృద్ధి మంత్రం
- 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దేశ భవిష్యత్ లక్ష్యాలను వివరించిన ప్రధాని
- స్వాతంత్ర్య సంబరం.. స్వయం సమృద్ధి సంకల్పం
- చిన్న కలలకు స్వస్తి.. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపు
- వందేమాతరం నుంచి వికసిత్ భారత్ వరకు..
- ఇంధన భద్రత, అణుశక్తి, హైడ్రోజన్ రైలు.. అభివృద్ధి పథంపై మోదీ దిశానిర్దేశం

**ఢిల్లీ :** దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. రాజధాని ఢిల్లీలో ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఈ వేడుకల్లో ఆలపించారు. జెండా ఎగురవేయడానికి ముందు ప్రధాని మోదీ.. రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడికి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రకోట వద్ద గౌరవవందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలు ప్రారంభమైన సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మోదీ జెండా ఎగురవేయడం ఇది 13వసారి కావడం విశేషం. జెండా ఎగురవేసిన అనంతరం ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. "ఈ రోజు మనమంతా 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ప్రతి హృదయంలో 'వందేమాతరం' ధ్వనిస్తోంది. ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోంది. కొత్త తీర్మానాలతో సరికొత్త ఉత్సాహంతో దేశం ముందుకు సాగుతోంది. గతంలో ఐదు బలహీన దేశాల జాబితాలో ఉన్న భారత్.. 12 ఏళ్ల తర్వాత ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా మారింది" అని మోదీ అన్నారు. భారత్ ఇకపై చిన్న కలలతో ముందుకు వెళ్లలేదని, ఆలోచనా పరిధి విస్తృతం చేసుకునేందుకు ఉన్నత లక్ష్యాలు అవసరమని మోదీ పిలుపునిచ్చారు. భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు ప్రపంచం మన వైపు చూసే తీరే మారుతుందని పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారడి జీవించలేమని, స్వయం సమృద్ధి సాధించాలన్నారు. టెక్ ప్రపంచంలో చిప్‌ల విలువను భారతదేశం అర్థం చేసుకుంటోందని, అందుకే మూడు సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. సమీప భవిష్యత్తులో మరిన్ని సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పుడు ప్రతిభారతీయుడు స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ హయాంలో 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. అభివృద్ధి దిశగా దృఢ సంకల్పంతో పయనిస్తోన్న 140 కోట్ల మంది భారతీయులను ఆపడం అసాధ్యం అని పేర్కొన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల సంభవించిన విపత్తుల గురించి ప్రస్తావించారు. బాధిత కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంటుందని సంఘీభావం తెలిపారు.

### ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం



" దేశంలో 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందిస్తున్నాం. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ ద్వారా వంటగ్యాస్ సరఫరా చేస్తున్నాం. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం. వంద గిగావాట్ల అణు ఇంధనం సాధించడం మనలక్ష్యం. ఇటీవలే హైడ్రోజన్ రైలును విజయంతంగా నడిపించాం. 90 ఏళ్లలో 30 శాతం మాత్రమే రైళ్ల ఎలక్ట్రిఫికేషన్ జరిగింది. 10 ఏళ్లలో 70 శాతం రైళ్ల ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేశాం. ఇటీవలే హైడ్రోజన్ రైలును విజయవంతంగా నడిపించాం. 50 లక్షల ఇళ్లకు సౌరశక్తి విద్యుత్ అందిస్తున్నాం. దేశంలో ఐదు న్యూక్లియర్ రియాక్టర్లు ఏర్పాటు చేస్తున్నామ"ని మోదీ తెలిపారు.

## ఏపీలో బ్రిటిష్ పాలన కంటే దారుణ పరిస్థితులు: బొత్స



**అమరావతి :** తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావుతో పాటు పలువురు నాయకులు హాజర య్యారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. మన దేశాన్ని మనమే నిర్మించుకోవాలి. పాలనలో ఎలాంటి పక్షపాతం ఉండకూడదు. కానీ దురదృష్టవశాత్తూ రాష్ట్రంలో పక్షపాత పాలన సాగుతోంది. రాజకీయ కోణంలో చూసి సంక్షేమ పథకాలు అందించడం సరికాదు. మనవాడా.. కాదా అని చూసి సంక్షేమం అందించ డం పద్ధతి కాదు. ప్రశ్నిస్తే కేసులు, గొంతెత్తితే కేసులు అన్నట్లుగా పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితులు మళ్లీ బ్రిటిష్ పాలనను తలపిస్తున్నాయని బొత్స వ్యాఖ్యానించారు. ''ఇలాంటి స్వాతంత్ర్యం కోసమా మన పూర్వికులు పోరాడింది?'' అని ప్రశ్నించారు. పోలీసులు అధికార పార్టీ నేతల వైపు కాకుండా ప్రజల పక్షాన నిలవాలని సూచించారు. ప్రజల హక్కులను ఏ ప్రభుత్వం ఇవ్వలేదని, అవి రాజ్యాంగం కల్పించిన హక్కులని అన్నారు. ఓటు వేసినా, వేయకపోయినా ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందాలని, అదే నిజమైన పరిపాలన అని పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు నిర్మించడం మాత్రమే కాదని అన్నారు. ప్రతి పేదవాడికి విద్య, వైద్యం అందాలని, రైతులకు గిట్టుబాటు ధరలు లభించాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి సాధించినట్లని, పేదరికం లేని రాష్ట్రం కావాలని సూచించారు. వైఎస్ జగన్ హయాంలో ఇదే లక్ష్యంతో పాలన సాగిందని, అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదని విమర్శించారు.

## మహిళలతో కలిసి బస్సెక్కిన సీఎం

- 'స్త్రీ శక్తికి ఏడాది.. రెట్టింపైన ఆత్మగౌరవం' వేడుకల్లో చంద్రబాబు
- 87 కోట్ల ఉచిత ప్రయాణాలు.. ఇదీ 'స్త్రీ శక్తి' బలం
- రోజుకు సగటున 24 లక్షల మంది మహిళల ప్రయాణం
- ఉచిత బస్సు ప్రయాణంతో పొదుపు.. కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు : చంద్రబాబు







**అమరావతి:** 'స్త్రీ శక్తికి ఏడాది - రెట్టింపైన ఆత్మగౌరవం' వేడుకలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పాల్గొన్నారు. రాయపూడిలోని పరేడ్ గ్రౌండ్స్ నుంచి సీడ్ యాక్సిస్ రోడ్ మీదుగా మహిళలతో కలిసి ఉచిత బస్సులో సీఎం ప్రయాణించారు. ఈ ప్రయాణంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలతో ముఖాముఖి నిర్వహించి, పథకం ద్వారా పొదుపవుతున్న నగదు, కుటుంబాలకు చేకూరుతున్న లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. మత్స్యకార, చేనేత మహిళలు, విద్యార్థినులు ఈ పథకం తమ ఆర్థికవృద్ధికి, వ్యాపారాభివృద్ధికి ఎంతో తోడ్పడుతోందని ఆనందం వ్యక్తం చేశారు. మహిళలు స్వశక్తితో ఎదగాలని, ఆరోగ్యకరమైన అలవాట్లతో ఆదా యాన్ని పొదుపు చేసుకోవాలని సీఎం సూచించారు. ఉచిత ప్రయాణ సదుపా యంతో రోడ్డు ప్రమాదాలు కూడా గణనీయంగా తగ్గాయని, రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణి స్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలోని 76 శాతం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఈ పథకం అమలవుతుండగా, ప్రారంభం నుంచి ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 87 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయి. ప్రయాణం అనంతరం మహిళలతో కలిసి సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి హైటీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భోగాపురం విమానాశ్రయంలో ల్యాండైన తొలి విమానం



**సత్తెనపల్లి న్యూస్ :** ఉత్తరాంధ్ర ప్రగతికి కీలకమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో కార్యకలాపాలు ప్రారంభమ య్యాయి. జీఎంఆర్ సంస్థ ప్రతిష్మాత్మకంగా నిర్మించిన ఈ ఎయిర్‌పోర్ట్ సేవలు సోమవారం నుంచి పూర్తిస్థాయిలో అందుబాటు లోకి వచ్చాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచే భోగాపురంలో సర్వీసులు ప్రారంభమయ్యాయి. తొలుత స్కూట్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం రాత్రి ఇక్కడి నుంచి సింగపూర్ బయల్దేరింది. సోమవారం ఉయదం 6.45 గంటలకు హైదరాబాద్ నుంచి ఇండిగో సర్వీసు భోగాపురం చేరుకుంది. దీనికి జీఎంఆర్ ప్రతినిధులతో పాటు జిల్లా అధికారులు, విమానాశ్రయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ప్రయాణికులకు ఏటికొప్పాక బొమ్మలను జ్ఞాపికగా అందించారు. ఉదయం 7:30 తర్వాత తొలి విమానం హైదరాబాద్ వెళ్లింది. 8 గంటలకు బెంగళూరుకు, 8.20కి ఢిల్లీకి, 8.50కి హైదరాబాద్‌కు సర్వీసులు బయలుదేరతాయి. విశాఖ నుంచి భోగాపురం రావడానికి 20 విద్యుత్తు బస్సులను ఏర్పాటు చేశారు.

భోగాపురం విమానాశ్రయం నుంచి హైదరాబాద్, తిరుపతి, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, ముంబయి నగరాలకు సర్వీసులు తిరగనున్నాయి. ఇండిగో, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ లాంటి దేశీయ విమాన సర్వీసులతోపాటు ఎయిర్ ఇండియా, స్కూట్ ఎయిర్‌లైన్స్ ద్వారా సింగపూర్‌కు, ఇండిగో ద్వారా అబుధాబికి కూడా వెళ్లే అవకాశం ఉంది. సోమవారం 31 సర్వీసులు రాకపోకలు సాగించనుండగా వీటిద్వారా సుమారు తొలిరోజు 6-7వేల మంది ప్రయాణించనున్నారు. విశాఖ విమానాశ్రయం నుంచి చిట్టచివరి సర్వీసుగా ఢిల్లీ విమానం ఆదివారం రాత్రి 10.45 గంటలకు బయల్దేరింది. తర్వాతి నుంచి వాణిజ్యపరమైన సేవలు ఆగిపోయాయి. విశాఖ విమానాశ్రయంలో ఇప్పటివరకు సుమారు వెయ్యి మంది వరకు సిబ్బంది పనిచేయగా.. వీరంతా ఎక్కడ సేవలందిస్తారనే దానిపై స్పష్టత లేదు.

## అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం



**సత్తెనపల్లి న్యూస్ :** ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజున ఉదయం 9 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రశ్నోత్తరాలతో మొదలయ్యాయి. ఉదయం 10:30 తర్వాత బ్రేక్ సమయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడి అధ్యక్షతన శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) భేటీ కానుంది. సమావేశాలు ఎన్ని రోజులపాటు నిర్వహించాలి? ఏయే అంశాలపై చర్చించాలి? వంటి అంశాలపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ సమావేశాలు నాలుగు రోజులపాటు నిర్వహించే అవకాశం ఉంది.

# పంచాయతీ పోరుకు కదలిక!

- ఓటర్ల జాబితాల సవరణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు
- 17న వార్డు వారీ ఫొటో ఓటర్ల జాబితాల ప్రచురణ
- ఎన్నికల షెడ్యూల్ కాదు.. కానీ ఎన్నికల ప్రక్రియకు కీలక ముందడుగు

**అమరావతి:** గ్రామ పంచాయతీ ఎన్నికలపై రాష్ట్రంలో మళ్లీ ఉత్కంఠ మొదలైంది. ఎన్నికల నిర్వహణకు ముందు చేపట్టే అత్యంత కీలకమైన ప్రక్రియకు రాష్ట్ర ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టింది. గ్రామ పంచాయతీల వార్డు వారీ ఫొటో ఓటర్ల జాబితాలను సవరించి ప్రచురించాలని ఆదేశించింది. ఈ మేరకు ఈ నెల 12న నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.




### 17న కీలక జాబితా

2026 జనవరి 1ను అర్హత తేదీగా పరిగణిస్తూ గ్రామ పంచాయతీల వార్డు వారీ ఫొటో ఓటర్ల జాబితాలను సవరించనున్నారు. సవరించిన ఓటర్ల జాబితాలను ఈ నెల 17న ప్రచురించనున్నారు. దీంతో తమ వార్డులో ఎవరి పేర్లు ఉన్నాయి? కొత్తగా ఎవరి పేర్లు చేరాయి? ఎవరి పేర్లు తొలగించబడ్డాయి? వంటి అంశాలపై స్పష్టత రానుంది.

### ఇది ఎన్నికల నోటిఫికేషన్ కాదు!

ఓటర్ల జాబితాల సవరణకు ఆదేశాలు వెలువడటంతో 'పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చేసింది' అంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఇది ఎన్నికల షెడ్యూల్ కాదు. ఎన్నికల తేదీలు, నామినేషన్లు, పోలింగ్ తదితర వివరాలను ప్రకటించే ప్రత్యేక ఎన్నికల నోటిఫికేషన్ ఇంకా వెలువడాల్సి ఉంది.



A.P. STATE ELECTION COMMISSION
1st Floor, New HODs Building, M.G. Road, Vijayawada – 520 010.

NOTIFICATION

No.25/SEC-B2/2026 Date: 12.08.202

In exercise of the powers conferred under Article 243K of the Constitution of India read with Section 11 and 12 of Andhra Pradesh Panchayat Raj Act, 1994 and the Andhra Pradesh Panchayat Raj (Preparation and Publication of Electoral Rolls) Rules 2000, the State Election Commission, hereby, directs the District Panchayat Officer shown in the Annexure to prepare the revised Ward-wise Photo Electoral Rolls of Gram Panchayats shown at Column.No.3 by adopting the Assembly Electoral Rolls with reference to 01.01.2026 as the qualifying date duly indicating the Ward division as required under Rule 5 of the said Rules in Form-I thereof and publish them on 17.08.2026 for the purpose of conduct of Ordinary Elections to the Gram Panchayats.

All the District Panchayat Officers are also permitted to prepare and publish the electoral rolls of such Gram Panchayats in respect of which the pending court case have been disposed of subsequent to the publication of the Gram Panchayat electoral rolls on 15.04.2026, under prior intimation to the Commission.

The existing Procedural Instructions on preparation and publication of Gram Panchayat Photo Electoral Rolls shall be followed.

Sd/- Anil Chandra Punetha
State Election Commissioner

To
All the District Panchayat Officers in the State.
All the Collectors & District Election Authorities in the State.

Copy to:
All the Dy. MPDOs (formerly EO-PR & RD) (through DPOs concerned).
All the Divisional Panchayat Officers (through DPOs concerned).
The Commissioner of PR & RD and Election Authority.
The Principal Secretary to Government, PR & RD Department.

// Attested //
Joint Director

### ఎన్నికలకు ముందు కీలక ఘట్టం

అయితే ఈ పరిణామాన్ని సాధారణ ప్రక్రియగా కొట్టిపారేయలేం. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితాల సిద్ధీకరణ అత్యంత కీలకం. జాబితాల సవరణ, ప్రచురణ తదితర ప్రక్రియలు పూర్తయిన తర్వాత ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తదుపరి చర్యలకు మార్గం సుగమమవుతుంది.

**రాజ్యాంగబద్ధ ప్రక్రియ :** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243కే, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం -1994 ప్రకారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను చేపట్టింది. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికల దిశగా అధికారికంగా కదలిక మొదలైందన్న సంకేతాలు వెలువడుతున్నాయి.



### గ్రామాల్లో రాజకీయ వేడి!

ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ మొదలవడంతో గ్రామాల్లో రాజకీయ చర్చలు ఊపందుకునే అవకాశం ఉంది. ఇప్పటికే ఎన్నికలపై ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆశావహులు, రాజకీయ పార్టీల స్థానిక నాయకులు తాజా పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు. జాబితాల ప్రచురణ అనంతరం ఎన్నికల తదుపరి ప్రక్రియపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### ఓటర్లకు కీలక సూచన

గ్రామ పంచాయతీ ఓటర్లు తమ పేరు ఏ వార్డులో ఉందో తప్పనిసరిగా పరిశీలించుకోవాలి. పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. ఎన్నికల వేళ ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ఓటరు జాబితాను తనిఖీ చేసుకోవడం మంచిది.

## ఏనుగు అడుగేస్తే..

# అడవి ఊపిరి పీలుస్తుంది!

**విశాఖపట్నం: ఏనుగులు కేవలం అడవుల్లో సంచరించే వన్యప్రాణులు మాత్రమే కాదని.. అడవుల సంరక్షణకు, జీవవైవిధ్య పరిరక్షణకు కాపలాదారులని, దేశ వారసత్వానికి ప్రతీకలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఏనుగుల సంరక్షణ ప్రభుత్వ బాధ్యతకే పరిమితం కాకుండా ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమంగా మారాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో గురువారం నిర్వహించిన ప్రపంచ ఏనుగుల దినోత్సవ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏనుగుల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలను వివరించారు.**

- అడవుల సంరక్షణకు, జీవవైవిధ్యానికి ఏనుగులే కాపలాదారులు
- మానవ-ఏనుగు సంఘర్షణ నివారణకు ప్రత్యేక చర్యలు
- 70 శాతం తగ్గిన మానవ మరణాలు: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

### 26 నుంచి 33కు ఏనుగుల రిజర్వులు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని పవన్ కల్యాణ్ తెలిపారు. 2014 నుంచి దేశంలో ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగిందన్నారు. ఏనుగుల స్వేచ్ఛాయుత సంచారానికి కీలకమైన 150 కారిడార్లను గుర్తించి వాటికి రక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం సుమారు 132 నుంచి 142 వరకు అడవి ఏనుగులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యంగా పలమనేరు, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో మానవ--ఏనుగు సంఘర్షణ సమస్య తీవ్రంగా ఉందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

### కుంకీలతో సంఘర్షణకు చెక్

మానవ--ఏనుగు సంఘర్షణను నియంత్రించేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి చర్యలు చేపట్టామని పవన్ వివరించారు. కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చి ముసలివాగులో ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుంకీల సహాయంతో ఇప్పటివరకు 50కి పైగా మానవ--ఏనుగు సంఘర్షణ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించామని చెప్పారు. ఈ చర్యల ఫలితంగా ఏనుగుల కారణంగా సంభవించే మానవ మరణాలను సుమారు 70 శాతం వరకు తగ్గించగలిగామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

### 'హనుమాన్'తో వేగవంతమైన స్పందన

వన్యప్రాణుల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 'హనుమాన్' కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ర్యాపిడ్ రెస్పాన్స్ వాహనాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఏడు వన్యప్రాణుల అంబులెన్సులను




ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వ్యవస్థల ద్వారా ఇప్పటివరకు 200కు పైగా వన్యప్రాణులను రక్షించామని, 30కుపైగా ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించామని పవన్ తెలిపారు. గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న వన్యప్రాణులను సకాలంలో గుర్తించి రక్షించేందుకు ఈ వ్యవస్థలు కీలకంగా పనిచేస్తున్నాయని వివరించారు.

### ప్రజల భాగస్వామ్యం కీలకం

ఏనుగుల సంరక్షణను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా చూడకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. అడవులు, వన్యప్రాణులు, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ముఖ్యంగా మానవ--ఏనుగు సంఘర్షణకు పరిష్కారం చూపే క్రమంలో అటవీ ప్రాంతాల సమీపంలో నివసించే ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ఏనుగుల సంచార మార్గాలను కూడా రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఏనుగులను సంరక్షించడం అంటే అడవులను, జీవవైవిధ్యాన్ని, భవిష్యత్ తరాల సహజ వారసత్వాన్ని కాపాడటమేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# రైతుల త్యాగం కాదు.. రాష్ట్రానికి స్ఫూర్తి!

**అమరావతి: అమరావతి రైతుల త్యాగం కేవలం భూముల సమర్పణ కాదని.. రాష్ట్ర భవిష్యత్తుకు స్ఫూర్తిదాయకమైన నిర్ణయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రైతులు తనపై నమ్మకంతో ముందుకొచ్చి 33 వేల ఎకరాల భూములు ఇచ్చారని, వారి త్యాగంతోనే అమరావతి నిర్మాణానికి బలమైన పునాది పడిందని పేర్కొన్నారు.**

- 33 వేల ఎకరాలు.. 29 వేల మంది రైతుల విశ్వాసం
- అమరావతిని ఆపడం ఇక ఎవరితరం కాదు: సీఎం చంద్రబాబు

రాజధాని అమరావతిని అనుసంధానించే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డులోని ఈ-3ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రోడ్డుకు అనుసంధానించే స్టీల్ బ్రిడ్జిల నిర్మాణానికి సూచికగా ఉండవల్లి వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కాలినడకన వెళ్లి స్టీల్ బ్రిడ్జిలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రైతులు, స్థానికులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని ఎక్కడ నిర్మించాలనే విషయంలో అనిశ్చితి నెలకొందని, శివరామకృష్ణన్ కమిటీ సూచనల అనంతరం మెజారిటీ ప్రజలు అమరావతినే రాజధానిగా కోరుకున్నారని గుర్తుచేశారు. రాజధాని నిర్మాణానికి భూములు అవసరమని భావించి ల్యాండ్‌పూలింగ్ విధానాన్ని తీసుకొచ్చామని, రైతులను రాజధాని నిర్మాణంలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్లామని సీఎం చెప్పారు. తాను ఒక్కమాట చెప్పగానే తనపై నమ్మకంతో రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకొచ్చారని తెలిపారు. నోటిఫికేషన్ ఇచ్చిన 58 రోజుల్లోనే విశేష స్పందన లభించిందని, 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు ముందుకొచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి రైతాంగానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని అన్నారు.

### అమరావతిని ఆపడం ఇక ఎవరితరం కాదు

సీడ్ యాక్సెస్ రోడ్డుతో రాజధానికి రాజమార్గం ఏర్పడిందని సీఎం అన్నారు. అమరావతిని ఇక ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. నీటి సమస్య లేని ఏకైక రాజధాని అమరావతి అని, విద్యుత్ స్తంభాలు, వైర్లు కనిపించకుండా ఆధునిక నగరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. గ్యాస్ సహా వివిధ సదుపాయా



లను భూగర్భ మార్గాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇవాళ ప్రారంభించిన రహదారి అమరావతి నిర్మాణంలో చిన్న ట్రైలర్ మాత్రమేనని, రాష్ట్ర అభివృద్ధి విజన్‌లో అమరావతి నగర నిర్మాణం తొలి విజయమని చంద్రబాబు అభివర్ణించారు.

### రాష్ట్ర అభివృద్ధిలో తొలి మెట్టు

రాష్ట్ర అభివృద్ధిలో తొలి మెట్టు ఎక్కామని, అమరావతితో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, సంపన్నంగా, సంతోషంగా ఉండాలన్నదే అందరి సంకల్పం కావాలని పిలుపునిచ్చారు. అమరావతి నిర్మాణం ద్వారా చరిత్ర సృష్టిస్తున్నందుకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి. నారాయణ, నాదెండ్ల మనోహర్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ భాష్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతిలో అమరావతి ఛాంపియన్‌షిప్- 2.0

**సత్తెనపల్లి న్యూస్ :** క్రీడల్లో అందరి భాగస్వామ్యం, అవగాహన పెంచి పతకాలు సాధించేలా క్రీడాకారులను తీర్చిదిద్దడమే అమరావతి ఛాంపియన్‌షిప్ ఉద్దేశమని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. అమరావతి ఛాంపియన్‌షిప్-2.0పై తిరుపతిలో ఆయన మాట్లాడారు. 'ఈ దఫా అమరావతి ఛాంపియన్‌షిప్-2.0 రాష్ట్రస్థాయి పోటీలు తిరుపతిలో ఈ నెల 24 నుంచి 28 వరకు జరగనున్నాయి. క్రీడాకారులు, శిక్షకులు, రెఫరీలు కలిపి మొత్తం 16 వేల మందికి పైగా రానున్నారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా ఎస్వీయూ, పశువైద్య, వ్యవసాయ, శ్రీపద్మావతి మహిళా వర్సిటీలు, తితిదే కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కల్యాణ మండపాల్లో బాలబాలికలకు వేర్వేరుగా ఏర్పాట్లు చేశాం. ఒలింపిక్స్‌లో దాదాపు 12 వేల మంది పాల్గొంటే, అమరావతి ఛాంపియన్‌షిప్‌లో ఒకే వేదికపై 14,700 మందికి పైగా క్రీడాకారులు తలపడనున్నారు. ఈ మెగా టోర్నీని 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్', 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో నమోదు చేసేందుకు దరఖాస్తు చేశాం. విజేతలకు జాతీయ క్రీడా దినోత్సవం రోజున విజయవాడలో జరిగే కార్యక్రమంలో దాదాపు రూ.కోటి విలువైన బహుమతులు అందజేయనున్నాం' అని ప్రకటించారు.

## ఆలయంలో తొక్కిసలాట.. ఏడుగురి మృతి..

**సత్తెనపల్లి న్యూస్ :** బిహార్‌లో విషాదం చోటుచేసుకుంది. లఖిసరాయ్ జిల్లాలోని అశోక్‌ధామ్ ఆలయంలో సోమవారం తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. శ్రావణమాసం సోమవారం కావడంతో ఈ శివాలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అయితే వారి మధ్యలో ఒక ఎలక్ట్రిక్ వైర్ తెగిపడిపోవడంతో ఒక్కసారిగా భయపడిపోయారు. షాక్ కొడుతుందనే ఆందోళనతో అక్కడినుంచి బయటకు పరిగెత్తే క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో గాయపడినవారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. క్షతగాత్రులకు సత్వర చికిత్స అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. "భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి వచ్చారు. దానికి తగ్గట్టే మేం ఏర్పాట్లు చేశాం. భయాందోళన కారణంగా వారు పరిగెత్తడంతో బారికేడ్లు పడిపోయాయి. దాంతో ఒకరిపై ఒకరు పడిపోయారు. ఈ ఘటనకు ఎలక్ట్రిక్ వైర్ కారణంగా తెలుస్తోంది. ధ్రువీకరించుకున్న తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తాం" అని లఖిసరాయ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ వెల్లడించారు.

## ప్రతి 30 నిమిషాలకు భోగాపురం విమానాశ్రయానికి బస్సు

**సత్తెనపల్లి న్యూస్ :** విజయనగరం జిల్లా భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి సోమవారం నుంచి ఆర్టీసీ ప్రతి 30 నిమిషాలకు ఒక ఏరో ఎక్స్‌ప్రెస్ శీతల బస్సు నడిపేలా ప్రణాళిక రూపొందించామని ఆర్‌ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. పాతగాజువాక నుంచి మద్దిలపాలెం మీదుగా విమానాశ్రయానికి ఉదయం 4.55 గంటలకు తొలి సర్వీసు, అదే రూటులో చివరి బస్సు రాత్రి 7.45 గంటలకు బయలుదేరుతాయని పేర్కొన్నారు. ఈ మార్గంలో ప్రయాణ సమయం 2 గంటలు పడుతుందని తెలిపారు. పాతగాజువాక నుంచి సింధియా, బీచ్‌రోడ్డు మీదుగా మొదటి సర్వీసు ఉదయం 4.30 గంటలకు, అదే రూటులో చివరి బస్సు రాత్రి 7.15 గంటలకు బయలుదేరుతాయని తెలి పారు. ఈ మార్గంలో ప్రయాణ సమయం 1.50 గంటలు పడుతుందని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం నుంచి మద్దిలపాలెం మీదుగా పాతగాజువాక చేరుకోవడానికి మొదటి సర్వీసు ఉదయం 8.15 గంటలకు, అదే రూటులో చివరి బస్సు రాత్రి 11.35 గంటలకు బయలుదేరుతాయని పేర్కొన్నారు.

# బ్రిటిష్ గుండెల్లో 14 ఏళ్ల బుల్లెట్

**1931 డిసెంబర్ 14. కమిల్లా జిల్లా కోర్టు. మేజిస్ట్రేట్ చార్లెస్ స్టీవెన్స్ ఎదుట చేతిలో రివాల్వర్‌తో14 ఏళ్ల స్కూల్ అమ్మాయి. తర్వాతి 10 సెకన్లలో పేలిన 5 గుళ్లు బ్రిటిష్ సామ్రాజ్యపు పునాదులనే కదిలించాయి. ఆ అమ్మాయి పేరు సునీతి చౌదరి. భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో యంగెస్ట్ విప్లవకారిణి. చరిత్రలో మూలకు నెట్టివేయబడ్డ అగ్ని జ్వాల. ఆమె సాహసభరిత గాథ ఇది.**



భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ఉరితీతతో దేశమంతా రగిలిపోతున్న కాలమది. 'ఇంకా ఎంతకాలం ఈ బానిస సంకెళ్లు?' అని ప్రతి యువకుడు ప్రశ్నిస్తున్న రోజులవి. బెంగాల్‌లోని కమిల్లా అనే చిన్న పట్టణంలో ఒక స్కూల్ అమ్మాయి ఈ ప్రశ్నకు తుపాకీతో జవాబు ఇచ్చింది. వయసు 14. పేరు సునీతి చౌదరి. పాఠాలు చదవాల్సిన వయసులో చరిత్ర రాసింది.

**బాల్యమే విప్లవ పాఠశాల** : సునీతి 1917 మే 22న కమిల్లా (నేటి బంగ్లాదేశ్)లో జన్మించింది. తండ్రి ఉమాచరణ్ చౌదరి. ఆమె అన్నయ్యలు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటూ ఉండటం వల్ల ఇంట్లో రోజూ దేశభక్తి, బ్రిటిష్ దౌర్జన్యాల గురించి చర్చ జరిగేది. బెంగాల్ అప్పటికే విప్లవ సంఘాలకు కేంద్రం. స్కూల్లో చదువుతూనే సునీతి రహస్య విప్లవ సభలకు హాజరయ్యేది. ఆమె ప్రాణస్నేహితురాలు 15 ఏళ్ల శాంతి ఘోష్ కూడా సునీతికి తోడైంది. ఇద్దరూ కలిసి 'మనం ఏదో చేయాలి' అని ప్రతిజ్ఞ చేశారు. శత్రువును శత్రువు భాషలోనే ఎదుర్కోవాలని భావించిన సునీతి 'యుగాంతర్' అనే విప్లవ సంస్థలో చేరింది. అక్కడ కర్రసాము, కత్తిసాముతోపాటు తుపాకీ కాల్చడంలో అసాధారణ శిక్షణ పొందింది. వయసు చిన్నదైనా, ఆమె గురి మాత్రం ఎప్పుడూ తప్పేది కాదు.

**రెచ్చగొట్టిన కలెక్టర్** : 1931 సెప్టెంబర్‌లో కమిల్లా జిల్లా మేజిస్ట్రేట్ చార్లెస్ స్టీవెన్స్ స్వయంగా సునీతి, శాంతి చదువుతున్న గవర్నమెంట్ హైస్కూల్‌కి వచ్చాడు. అమ్మాయిలను లైన్‌లో నిలబెట్టి 'గాడ్ సేవ్ ది కింగ్' అని నినదించమన్నాడు. ఒప్పుకోని పిల్లలను చెంపలు వాయించాడు. అతని మీద అప్పటికే అత్యాచార ఆరోపణలు ఉన్నాయి. 'పిల్లల మీద చేయి వేసేవాడు మనిషే కాదు' అని సునీతి, శాంతి డిసైడ్ అయ్యారు. టార్గెట్ ఫిక్స్ అయ్యింది.

**గర్జించిన గుళ్లు** : 1931 డిసెంబర్ 14. ఉదయం 10 గంటలు. సునీతి, శాంతి ఇద్దరూ స్కూల్ యూనిఫాం, చేతిలో పుస్తకాలు పట్టుకుని కోర్టుకు వచ్చారు. కలెక్టర్ స్టీవెన్స్ కు పిటిషన్ ఇవ్వడానికి వచ్చినట్టు నటించారు. కలెక్టర్ టేబుల్ దగ్గరికి వెళ్లగానే ఒక్కసారిగా పుస్తకాల్లో దాచిన రివాల్వర్లు బయటికి తీసి ఎడాపెడా 5 గుళ్లు పేల్చారు. స్టీవెన్స్ అక్కడికక్కడే కుప్పకూలాడు. అందరూ షాక్‌లో ఉండగా ఇద్దరూ పారిపోలేదు. నిలబడి 'జై హింద్! భారత్ మాతా కీ జై!' అని నినదించారు. పోలీసులు వచ్చి అరెస్ట్ చేశారు.

**దేశం కోసం చేశాం** : కోర్టులో జడ్జి అడిగాడు- 'ఎందుకు చేశారు?'. 14 ఏళ్ల సునీతి తడబడకుండా చెప్పింది-- 'మా దేశం కోసం చేశాం'. ఈ ఒక్క వాక్యంతో బ్రిటిష్ చట్టం కూడా తలవంచింది. చిన్న పిల్లలు కాబట్టి ఉరిశిక్ష వేయలేక పోయారు. ఇద్దరికీ యావజ్జీవ కారాగార శిక్ష పడింది. బ్రిటిష్ పత్రికలు 'Two School Girls Kill DM' అని మొదటి పేజీలో రాశాయి. లండన్ వరకు వార్త పాకింది. సునీతిని అలీపూర్ సెంట్రల్ జైలుకు పంపారు.

**బ్రిటిష్ జైల్లో నరకం..** హత్య జరిగిన వెంటనే బ్రిటిష్ సైనికులు సునీతిని, శాంతిని బంధించారు. 14 ఏళ్ల పసిపిల్ల అని కూడా చూడకుండా సునీతిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. విప్లవ సంస్థ రహస్యాలు చెప్పాలంటూ బూట్లతో తన్నారు. కానీ ఆ పసిపెదవుల నుంచి కేవలం 'వందేమాతరం' అనే నినాదం తప్ప ఒక్క రహస్యం కూడా బయటకు రాలేదు. ఆమె వయసు చిన్నది కావడం వల్ల ఉరిశిక్ష తప్పి యావజ్జీవం పడింది.

జైల్లో ఆమెకు కనీస సదుపాయాలు లేకుండా నరకం చూపించారు. అయినా ఆమె కళ్లలోని ధైర్యం, ముఖంలోని చిరునవ్వు చెదరలేదు. జైలోనే చదువుకుంది. రాజకీయ ఖైదీలతో మాట్లాడి దేశ చరిత్ర, త్యాగాల గురించి ఇంకా తెలుసుకుంది. 1939లో ఆమ్నెస్టీ, గాంధీ జోక్యం కారణంగా బ్రిటిష్ ప్రభుత్వం రాజకీయ ఖైదీలను విడుదల చేసింది. అలా ఎనిమిదేళ్ల తర్వాత సునీతి బయటికి వచ్చింది.

**విడుదలైన తర్వాత** : విడుదల తర్వాత సునీతి మరో విప్లవ యోధుడు ప్రద్యోత్ కుమార్ గుహను పెళ్లి చేసుకుంది. అతను కూడా జైలుశిక్ష అనుభవించినవాడే. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ సునీతి ఎప్పుడూ లైమ్‌లైట్‌లోకి రాలేదు. ఇంటర్వ్యూలు ఇవ్వలేదు. 'మేము చేసింది మా కర్తవ్యం' అని మాత్రమే చెప్పేది. ప్రశాంతంగా కుటుంబంతో జీవితం గడిపి 1988 జనవరి 12న కలకత్తాలో కన్నుమూసింది.

ఆమెతో పాటు కాల్పులు జరిపిన శాంతి ఘోష్ తర్వాత కాంగ్రెస్ నాయకురాలిగా మారింది. పశ్చిమ బెంగాల్ ఎం.ఎల్.ఏగా కూడా పని చేసింది. ఇద్దరూ కలిసి 'కమిల్లా కన్యలు' (ది గర్ల్స్ ఆఫ్ కమిల్లా) గా చరిత్రలో నిలిచారు. మనం ఇవాళ అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా వాయువుల వెనుక 14 ఏళ్ల వయసులోనే నవ్వుతూ జైలు పాలైన ఇలాంటి పసి హృదయాల రక్తం ఉందనే సత్యాన్ని మనం మరువలేము. వీర విప్లవ కిశోరం సునీతి చౌదరికి జోహార్లు!

# కృష్ణా జలాల్లో ఏపీ వాటా 70 శాతం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి జలాశయాలైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో కనీస నీటి మట్టానికి (ఎండీడీఎల్) ఎగువన 146.55 టీఎంసీల నీళ్లు నిల్వ ఉండగా, అందులో తమ రాష్ట్రానికి 70 శాతం వాటా లెక్కన 115.70 టీఎంసీలు లభిస్తాయని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. తెలంగాణకు 30 శాతం వాటా కింద కేవలం 30.85 టీఎంసీలే ఉన్నాయని వెల్లడించింది. ఇప్పటి వరకు ఏపీ 13.62 టీఎంసీలు, తెలంగాణ 20.06 టీఎంసీలు వాడుకుంది పోగా, మిగిలిన నీటిలో అదే నిష్పత్తిలో వాటాలు ఉంటాయని స్పష్టం చేస్తూ కృష్ణా బోర్డు చైర్మన్ ఎస్.బిశ్వాస్‌కు రాష్ట్ర జల వనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) కె.నరసింహమూర్తి శుక్రవారం లేఖ రాశారు. ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాల పంపిణీ అంశం కృష్ణా ట్రిబ్యునల్-2లో అపరిష్కృతంగా ఉంది. దీంతో తాత్కాలికంగా ఏపీకి 66 శాతం, తెలంగాణకు 34 శాతం జలాలను సర్దుబాటు చేయాలని గతంలో నిర్ణయించారు.

**జూరాల వాడకం సైతం లెక్కలోకి..**

శ్రీశైలం నుంచి 4.38 టీఎంసీలు, సాగర్ నుంచి 6.89 టీఎంసీలు, జూరాల నుంచి 8.79 టీఎంసీలు కలిపి మొత్తం 20.06 టీఎంసీలను తెలంగాణ వాడుకోగా, తాము శ్రీశైలం నుంచి 6.45 టీఎంసీలు, సాగర్ నుంచి 7.17 టీఎంసీలు కలిపి మొత్తం 13.62 టీఎంసీలను వాడుకున్నట్టు ఏపీ పేర్కొంది. రెండు రాష్ట్రాలు కలిపి వాడుకున్న జలాలు 33.68 టీఎంసీలకు శ్రీశైలం, సాగర్, జూరాలలో ఎండీడీఎల్‌కి ఎగువన లభ్యతలో ఉన్న నీళ్లను కలిపితే మొత్తం 184.74 టీఎంసీలు అవుతాయని లెక్కలు వేసింది. వాడకం పోగా, మూడు జలాశయాల్లో 115.7 టీఎంసీలు లభ్యతలో ఉన్నాయని తెలిపింది. తాము ఇప్పటికే వాడుకున్న నీళ్లు పోగా, మిగిలిన జలాల్లో తమ రాష్ట్రానికి 70 శాతం వాటా మిగిలి ఉందని లెక్కలు వేసింది.

తెలంగాణ వాడకం పోగా మిగిలిన జలాల్లో ఆ రాష్ట్రానికి 30 శాతమే వాటా మిగిలి ఉందని తేల్చి చెప్పింది. తమ వాటా నుంచి అక్టోబర్ 31 వరకు తమ రాష్ట్ర తాగునీటి అవసరాలకు మొత్తం 47 టీఎంసీలను కేటాయించాలని కృష్ణా బోర్డుకు విజ్ఞప్తి చేసింది. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా 22 టీఎంసీలు, హెచ్ఎన్ఎస్-ఎస్ ద్వారా 11 టీఎంసీలు, సాగర్ నుంచి కుడి కాలువకు 7 టీఎంసీలు, ఎడమ కాలువకు టీఎంసీ, కృష్ణా డెల్టాకు 6 టీఎంసీలు కలిపి మొత్తం 47 టీఎంసీలు అవసరమని తెలియజేసింది.

ప్రస్తుత నీటి సంవత్సరంలో కృష్ణా పరీవాహకంలో సాధారణం కంటే 49 శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్లు ఏపీ ప్రభుత్వం ఆ లేఖలో పేర్కొంది. వచ్చే ఆగస్టు, సెపట?టంబర్, అక్టోబర్ నెలల్లో కూడా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని.. అందువల్ల శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీళ్లను తాగునీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చేలా కృష్ణా బోర్డు తగిన నిర్ణయం తీసుకోవాలని కోరింది.

**జూరాల వాడకం సైతం లెక్కలోకి..**

శ్రీశైలం నుంచి 4.38 టీఎంసీలు, సాగర్ నుంచి 6.89 టీఎంసీలు, జూరాల నుంచి 8.79 టీఎంసీలు కలిపి మొత్తం 20.06 టీఎంసీలను తెలంగాణ వాడుకోగా, తాము శ్రీశైలం నుంచి 6.45 టీఎంసీలు, సాగర్ నుంచి 7.17 టీఎంసీలు కలిపి మొత్తం 13.62 టీఎంసీలను వాడుకున్నట్టు ఏపీ పేర్కొంది. రెండు రాష్ట్రాలు కలిపి వాడుకున్న జలాలు 33.68 టీఎంసీలకు శ్రీశైలం, సాగర్, జూరాలలో ఎండీడీఎల్‌కి ఎగువన లభ్యతలో ఉన్న నీళ్లను కలిపితే మొత్తం 184.74 టీఎంసీలు అవుతాయని లెక్కలు వేసింది. వాడకం పోగా, మూడు జలాశయాల్లో 115.7 టీఎంసీలు లభ్యతలో ఉన్నాయని తెలిపింది. తాము ఇప్పటికే వాడుకున్న నీళ్లు పోగా, మిగిలిన జలాల్లో తమ రాష్ట్రానికి 70 శాతం వాటా మిగిలి ఉందని లెక్కలు వేసింది.

తెలంగాణ వాడకం పోగా మిగిలిన జలాల్లో ఆ రాష్ట్రానికి 30 శాతమే వాటా మిగిలి ఉందని తేల్చి చెప్పింది. తమ వాటా నుంచి అక్టోబర్ 31 వరకు తమ రాష్ట్ర తాగునీటి అవసరాలకు మొత్తం 47 టీఎంసీలను కేటాయించాలని కృష్ణా బోర్డుకు విజ్ఞప్తి చేసింది. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా 22 టీఎంసీలు, హెచ్ఎన్ఎస్-ఎస్ ద్వారా 11 టీఎంసీలు, సాగర్ నుంచి కుడి కాలువకు 7 టీఎంసీలు, ఎడమ కాలువకు టీఎంసీ, కృష్ణా డెల్టాకు 6 టీఎంసీలు కలిపి మొత్తం 47 టీఎంసీలు అవసరమని తెలియజేసింది.

ప్రస్తుత నీటి సంవత్సరంలో కృష్ణా పరీవాహకంలో సాధారణం కంటే 49 శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్లు ఏపీ ప్రభుత్వం ఆ లేఖలో పేర్కొంది. వచ్చే ఆగస్టు, సెపట?టంబర్, అక్టోబర్ నెలల్లో కూడా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని.. అందువల్ల శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీళ్లను తాగునీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చేలా కృష్ణా బోర్డు తగిన నిర్ణయం తీసుకోవాలని కోరింది.

# 'స్థానిక' ఎన్నికలు బ్యాలెట్‌తోనే

**అమరావతి:** పాత విధానంలోనే బ్యాలెట్ పేపర్‌తో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల నిర్వహణకు సరిపుడినన్ని బ్యాలెట్ బాక్సులు రాష్ట్రంలో అందుబాటులో లేనందున పొరుగు రాష్ట్రాల నుంచి సముకుూయిర్చుయికోవాలని నిర్ణయించింది. గ్రామ పంచాయతీలతో పాటు మున్సిపల్ ఎన్నికులనూ బ్యాలెట్ విధానంలో నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆలోచన చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ, తమిళునాడు, కర్ణాటక రాష్ట్రాల ఎన్నికల కమిషన్‌లకు లేఖ రాసి 50 వేల చొప్పున మొత్తం 1.50 లక్షల బ్యాలెట్ బాక్స్‌లను సమకూర్చాలని కోరినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

మన రాష్ట్రంలో చిన్న, పెద్దవి కలిపి దాదాపు 1.10 లక్షల బ్యాలెట్ బ్యాక్సులు అందుబాటులో ఉన్నప్పటికీ అందులో ఎక్కువ భాగం ప్రస్తుతం వినియోగానికి పనికి రావని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయ అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న వాటిలో 50 వేల లోపు మాత్రమే బ్యాలెట్ బాక్సలు పోలింగ్ అవసురాలకు వినియోగించుకునే వీలుందని భావిస్తుున్నారు. రాష్ట్రంలో మున్సిపల్, మండల, జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికలు వరసగా నిర్వహించే అవకాశం ఉన్నందున కనీసం 1.50 లక్షల బ్యాలెట్ బ్యాక్స్‌లను అందుబాటులో ఉంచాలని కమిషన్ యోచిస్తోంది.

మూడు పొరుగు రాష్ట్రాల నుంచి కనీసం లక్షకు తక్కువ కాకుండా బ్యాలెట్ బాక్సులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. జిల్లాల వారీగా ప్రస్తుతం వినియోగానికి పనికి వచ్చే బ్యాలెట్ బాక్సల వివరాలు పంపాలని కలెక్టర్లకు లేఖలు పంపినట్లు సమాచురం. బ్యాలెట్ విధానంలోనే ఎన్నికల నిర్వుహణ ఉంటుందన్న యోచనతో పంచాయుతీరాజ్, మున్సిపల్ శాఖల ఉన్నతాధికారుల సైతం బ్యాలెట్ పత్రాల ముద్రణకు అవసరమయ్యే బ్యాలెట్ పేపరు కొనుగోలుకు కసరత్తు మొదలుపెట్టారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలను బ్యాలెట్ విధానంలో కాకుండా తొలిసారి ఈవీఎంలతో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తొలుత యోచించింది. కూటమి ప్రభుత్వంలో నీలం సాహ్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఉండగా అన్ని స్థానిక సంస్థల ఎన్నికలను ఈవీఎంలతో నిర్వహించాలనే ఉద్దేశంతో ఈవీఎంల కొనుగోలుకు పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు మొత్తం 1,37,671 పోలింగ్ స్టేషన్లు ఉంటాయనే అంచనాతో నాలుగు దశల్లో నిర్వహిస్తే 41,301 ఈవీఎం కంట్రోల్ యూనిట్లు, 82,602 బ్యాలెట్ పేపరు యూనిట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుందని భావించారు. ఈవీఎంల కొనుగోలుకు రూ.400 కోట్లకు పైగా ఖర్చు అవుతుందనే అంచనాతో 2025 చివరిలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సమాుచారం. దీనిపై 9 నెలలుగా ప్రభుత్వం స్పందించకపోవడం, ఎన్నికల నిర్వహణకు గడువు సమీపించడంతో బ్యాలెట్ విధానంలో ఎన్నికల నిర్వహణకు ముందుకు వెళ్లాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్రపునేత నిర్ణయించినట్లు సమాచారం.

# జియో ఫెన్సింగ్‌తో.. జీతం కోత..బిల్లు మోత.!



**అమరావతి:** విద్యుత్ మీటర్ల రీడింగ్ నమోదులో కొత్తగా అమలు చేస్తున్న జియో ఫెన్సింగ్ విధానం మీటర్ రీడర్లకు తలనొప్పిగా మారింది. సాంకేతిక లోపాలతో రీడింగ్ సకాలంలో నమోదు కాకపోతుండటంతో ఒకవైపు రీడర్లు ఇబ్బందులు పడుతుండగా.. మరోవైపు వినియోగదారులపై అదనపు బిల్లు భారం పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటివరకు రోజుకు సుమారు 300 సర్వీసుల వరకు మీటర్లు స్కాన్ చేసి బిల్లులు ఇచ్చే రీడర్లు.. కొత్త వెర్షన్ సాఫ్ట్‌వేర్ వచ్చిన తర్వాత 100 బిల్లులు కూడా నమోదు చేయలేకపోతున్నామని వాపోతున్నారు. మీటర్ వద్దకు వెళ్లినా జియో ఫెన్సింగ్ సరిగ్గా పనిచేయక రీడింగ్ నమోదు కావడంలేదని చెబుతున్నారు. దీంతో నిర్ణీత గడువులో బిల్లింగ్ పూర్తి చేయడం కష్టంగా మారింది.

'లేట్ బిల్లింగ్' పేరుతో జీతాల్లో కోత: జియో ఫెన్సింగ్ సాఫ్ట్‌వేర్‌లో లోపాల కారణంగా బిల్లింగ్ ఆలస్యమైనా.. బాధ్యతను మీటర్ రీడర్లపైనే మోపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రీడింగ్ తీద్దామని మీటర్ వద్దకు వెళితే వివరాలు త్వరితగతిన నమోదు కావడం లేదు. దానివల్ల బిల్లు ఇవ్వడం కుదరడం లేదు. కానీ లేట్ బిల్లింగ్ జరిగిందంటూ అకౌంట్స్ విభాగం అధికారులు రీడర్ల జీతాల్లో కోతలు విధిస్తున్నారని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాఫ్ట్‌వేర్ సక్రమంగా పనిచేయకపోవడానికి తాము బాధ్యులం కాదని, అయినా తమపై చర్యలు తీసుకోవడం అన్యాయమని వాపోతున్నారు. ప్రతి నెల 12వ తేదీలోగా మీటర్ల రీడింగ్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే కొత్త సాఫ్ట్‌వేర్ సమస్యలతో ఇప్పటివరకు 50 శాతం కూడా రీడింగ్ పూర్తికాలేదని సిబ్బంది చెబుతున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే బిల్లింగ్ ప్రక్రియ మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

**'స్లాబ్' మారితే వినియోగదారుడికే నష్టం**

బిల్లింగ్ ఆలస్యమైతే వినియోగం ఎక్కువ రోజులకు కలిసిపోయే అవకాశం ఉంటుంది. దీంతో విద్యుత్ వినియోగం అధిక స్లాబ్‌లోకి వెళ్లి బిల్లు పెరిగే ప్రమాదం ఉంది. అంటే సాఫ్ట్‌వేర్ లోపం కారణంగా రీడర్‌కు జీతం కోత.. వినియోగదారుడికి అదనపు బిల్లు భారం పడే పరిస్థితి ఏర్పడుతుంది. దీనిపై ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఈపీడీసీఎల్) పరిధిలోని భీమవరం, ఏలూరు సర్కిళ్ల పరిధిలో సుమారు 500 మంది మీటర్ రీడర్లు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని చెబుతున్నారు. సర్కిల్ స్థాయిలోని సీనియర్ అకౌంట్స్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి సమస్యలను గుర్తించాల్సింది పోయి రీడర్లు, వినియోగదారులకు నష్టం కలిగిస్తున్నారని అంటున్నారు.

## 78 మందికి శౌర్య పురస్కారాలు

**న్యూఢిల్లీ:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రక్షణ దళాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాల సిబ్బందిలో 78 మందికి శౌర్య పురస్కారాలు ప్రదానం చేయడానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుక్రవారం ఆమోదం తెలిపారు. వీటిలో 13 మరణానంతర పురస్కారాలు ఉన్నాయి. 9 కీర్తిచక్రలు, 19 శౌర్యచక్రలు, 5 బార్ టు సేనా మెడల్స్(గ్యాలంట్రీ), 36 సేనా మెడల్స్(గ్యాలంట్రీ)తోపాటు మరికొన్ని అవార్డులను ప్రభుత్వం ప్రదానం చేయనుంది. అశోక చక్ర తర్వాత ప్రదానం చేసే భారతదేశపు రెండో అత్యున్నత శౌర్య పురస్కారం కీర్తిచక్ర. శౌర్యచక్ర అనేది మూడో అత్యున్నత శౌర్య పురస్కారం. కీర్తిచక్ర అవార్డు గ్రహీతలు 21 పారా (స్పెషల్ ఫోర్సెస్)కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ ఫ్రాన్సిస్, 2 పారా (స్పెషల్ ఫోర్సెస్)కు చెందిన మేజర్ జితేంద్ర రాఠీ. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హవల్దార్ గజేంద్ర సింగ్, హెడ్ కానిస్టేబుళ్లు జగ్బీర్ సింగ్, బషీర్ అహ్మద్, కానిస్టేబుళ్లు జశ్వంత్ సింగ్, బల్వీందర్ సింగ్, తారిఖ్ హుస్సేన్, ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్‌కు కూడా కీర్తిచక్ర పురస్కారాలను ప్రకటించారు. మేజర్ పరమ్‌వీర్, మేజర్ తరుణ్ వాసుదేవన్, మనోజ్ కేశవ్ కుమార్, మేజర్ గౌరవ్ సింగ్ బ్రిజ్వాల్, మేజర్ విపిన్ కుమార్, నాయబ్ సుబేదార్ శంకర్ రామ్, నాయబ్ సుబేదార్ దబ్బాల్ సింగ్ బిష్త్ తదితరులకు శౌర్యచక్ర పురస్కారాలను ప్రదానం చేయనున్నారు.

## నోటీసుకు సమాధానం ఇవ్వకపోతే ఓటు గల్లంతే

**అమరావతి:** రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణలో ఇంటింటి సర్వే ఎంత మొక్కుబడిగా జరిగిందనడానికి భారీగా జారీ అవుతున్న నోటీసులే నిదర్శనం. పై అధికారుల ఒత్తిడితో అడ్డదిడ్డంగా మ్యాపింగ్ చేయడంతో భారీగా నోటీసులు జారీ అవుతున్నాయి. సర్వే తర్వాత విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో ఇప్పటికే 44,89,512 మంది ఓటర్లను తొలగించగా.. 44,21,763 మంది ఓటర్లకు మీ వివరాలు సరిగా లేవంటూ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులకు సరైన సమాధానం ఇవ్వకపోతే ఆ ఓట్లను తొలగిస్తారు.దఇంటింటి సర్వే ఎంత అస్తవ్యస్తంగా జరిగిందంటే.. ఒక వ్యక్తికి ఇద్దరు పిల్లలుంటే.. ఆరుగురు అంతకంటే ఎక్కువ మంది సంతానం ఉన్నట్లు చూపడం, కుమారుడి కంటే తండ్రి వయస్సు తక్కువగా ఉండటం, ముసాయిదా జాబితాలో ఉన్న తండ్రి పేరుకు, 2002 ఓటర్ల జాబితాలోని తండ్రి పేరుకు పొంతన లేకపోవడం.. తల్లిదండ్రులు, పిల్లల మధ్య వయస్సు 50 ఏళ్ల అంతరం ఉండటం కనిపించింది. మరికొన్ని చోట్ల ఓటరు తాత, నానమ్మల వయస్సు 40 ఏళ్ల కంటే తక్కువగా ఉంది. ఇలా ముసాయిదా ఓటర్ల జాబితాలో అస్తవ్యస్త సమాచారం వల్లే 44,21,763 మంది ఓటర్లకు నోటీసులు జారీ అయ్యాయి. ఇలా జారీ చేసిన నోటీసులోని ఓటర్ల వివరాలను పోలింగ్ స్టేషన్లు, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయాల వద్ద ప్రదర్శనగా ఉంచనున్నారని అదనపు ప్రధాన ఎన్నికల అధికారి ఢిల్లీరావు తెలిపారు.

**ఇంటి పేర్లు, అక్షర దోషాలే ఎక్కువ :**

44.21 లక్షల నోటీసుల్లో 7.3 లక్షల మ్యాపింగ్ కాని ఓటర్లు ఉండగా, మరో 36.5 లక్షల మంది ఓటర్ల సమాచారం అస్పష్టంగా లేక నమోదులో చిన్న పొరపాట్లతో ఉన్నట్లు గుర్తించినట్లు ఢిల్లీరావు తెలిపారు. గత ఓటర్ల జాబితాలో ఉన్న పేరుకు, ఇప్పుడు ఓటర్ల జాబితాలోని పేరు స్పెల్లింగ్‌లో తేడా ఉండటం, లేదా తల్లిదండ్రులు పేర్లు, ఇంటిపేర్లలో తేడా ఉండటంతో ఈ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఇలా నోటీసులు జారీ అయిన వారు సరైన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అత్యధికంగా తిరుపతి జిల్లాలో 4 లక్షలు పైగా నోటీసులు జారీ కాగా, ఆ తర్వాత అనంతపురం, వైఎస్సార్, శ్రీ సత్యసాయి, పల్నాడు, విశాఖ, నెల్లూరు వంటి జిల్లాలు న్నాయి. ఈ నోటీసులను సెప్టెంబర్ 28లోగా పరిష్కరించి, అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. అలాగే పోలింగ్ బూత్‌ల రేషనలైజేషన్ తర్వాత ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు మారితే.. వారు ఫారం 8 ద్వారా ఒకే పోలింగ్ బూత్‌లోకి మార్చుకోవాల్సిందిగా అధికారులు కోరుతున్నారు.

## సూపర్ ఎల్ నినో విలయం తప్పదా?

**న్యూఢిల్లీ:** ప్రశాంత మహాసముద్రంలో ఎల్ నినో ప్రభావం క్రమంగా బలపడుతోంది. 2026 చివరి నాటికి ఇది అత్యంత శక్తివంతమైన వాతావరణ పరిణామంగా మారే అవకాశం 90 శాతానికి పైగా ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఒక్కసారిగా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడం, గాలుల మార్పులు ఈ పరిణామానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. అమెరికా జాతీయ సముద్ర, వాతావరణ పరిపాలనా సంస్థ తాజా అంచనాల ప్రకారం.. తూర్పు పసిఫిక్ సముద్రంలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే 2 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. సముద్ర ఉపరితలంతో పాటు లోతుల్లోనూ వేడి నీరు విస్తరించడం ఎల్ నినో బలపడేందుకు మరింత దోహదం చేస్తోంది.

ఎల్ నినో ప్రభావంతో ఇప్పటికే పసిఫిక్ ప్రాంతంలో వాతావరణ మార్పులు కనిపిస్తున్నాయి. మధ్య, తూర్పు పసిఫిక్‌లో వర్షపాతం పెరుగుతుండగా.. ఇండోనేషియా వంటి ప్రాంతాల్లో సాధారణం కంటే పొడి వాతావరణ పరిస్థితులు నమోదవుతున్నాయి. ఉష్ణోగ్రతలు, వర్షపాతం, కరువులు, తుపాన్లపై ఎల్ నినో ప్రభావం చూపే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ప్రస్తుత అంచనాల ప్రకారం గనుక ఎల్ నినో పరిణామం కొనసాగితే.. 1950 తర్వాత నమోదైన అత్యంత బలమైన ఎల్‌నినో ఘటనల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉందని అంచనాలు ఉన్నాయి. కొన్ని వాతావరణ నమూనాల ప్రకారం.. ఇది గతంలో నమోదైన తీవ్ర ఎల్‌నినో పరిణామాలతో పోటీ పడే స్థాయికి చేరుకోవచ్చని భావిస్తున్నారు.

ఎల్ నినో బలపడితే ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్రతరం అయ్యే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రతి ప్రాంతంపై ప్రభావం ఒకేలా ఉండదని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. స్థానిక వాతావరణ పరిస్థితులు, సముద్ర పరిస్థితుల ఆధారంగా ప్రభావం మారవచ్చని పేర్కొంటున్నారు. భారత్‌పై రుతుపవనాల తీవ్రతను బట్టి ఈ ప్రభావం కొనసాగనుందని చెబుతున్నారు. ప్రశాంత మహాసముద్రంలోని పరిస్థితులను ప్రపంచవ్యాప్తంగా వాతావరణ నిపుణులు నిశితంగా పరిశీలిస్తున్నారు. సెప్టెంబర్‌లో మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఎల్ నినో తీవ్రతను బట్టి రాబోయే నెలల్లో వర్షాలు, ఉష్ణోగ్రతలు, వాతావరణ పరిస్థితుల్లో మార్పులపై స్పష్టత రానుంది.

## మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేసి క్రెడిట్ తీసుకోండి..



**న్యూఢిల్లీ:** డీలిమిటేషన్‌తో లింకున్న మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేసేలా మద్దతు ఇవ్వాలని, ఆ తర్వాత ఆ అంశంలో క్రెడిట్ తీసుకోవాలని విపక్షాలను ప్రధాని మోదీ కోరారు. గడిచిన 40 ఏళ్ల నుంచి మహిళా రిజర్వేషన్ అంశం రాజకీయ అకాడాలో ఉండిపోయింద న్నారు. 131వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళలకు 33 రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. 2029 నాటికి చట్టసభల్లో మహిళలకు 33 రిజర్వేషన్ కల్పించాలంటే.. లోక్‌సభలో సీట్ల సంఖ్యను 543 నుంచి 816కు పెంచాల్సిన అవసరం ఉన్నది. మూడో వంతు మెజారిటీ ఆమోదిస్తేనే దిగువ సభలో ఆ బిల్లు పాసవుతుంది. అయితే 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడిన మోదీ.. రాజ్యాంగ సవరణకు ఆమోదం తెలిపి, రాజకీయ పార్టీలు దానికి క్రెడిట్ తీసుకోవచ్చు అన్నారు.

జాతీయ పతాకం నీడలో నిలుచుని మాట్లాడుతున్నానని, అన్ని రాజకీయ పార్టీలకు అప్పీల్ చేస్తున్నానని, మహిళలను గౌరవించాల్సిన సమయం వచ్చిందని, అసెంబ్లీలు.. లోక్‌సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసి మహిళలను గౌరవించాలన్నారు. బడ్జెట్ సమావేశాల్లో ఏప్రిల్ 17వ తేదీన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. ఆ బిల్లుకు మద్దతుగా 298 మంది, వ్యతిరేకంగా 230 మంది ఓటు వేశారు. అయితే ఆ బిల్లు నెగ్గాలంటే 352 ఓవర్ల అవసరం ఉండే. కానీ ఆ బిల్లు వీగిపోవడంతో.. ప్రధాని మోదీ మరుసటి రోజు దేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. విపక్షాల వల్ల మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ కాలేదన్నారు.

## సురక్షితంగా తిరిగి భూమి పైకి బాహుబలి రాకెట్

**న్యూఢిల్లీ :** భారత దేశపు అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగించిన బాహుబలి ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్‌కు ఉపయోగించిన సీ25 ఎగువ దశ దాదాపు తొమ్మిది నెలల తర్వాత భూమి వాతావరణంలోకి సురక్షితంగా తిరిగి ప్రవేశించింది. ఈ ఏడాది జూలై 30న వాతావరణంలోకి తిరిగి ప్రవేశించినట్టు ఇస్రో తెలిపింది. సీఎంఎస్-03 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ఈ రాకెట్ ద్వారా గత ఏడాది నవంబర్ 2న శ్రీహరికోట నుంచి ప్రయోగించి నిర్దేశిత జియోస్టేషనరీ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో)లో విజయవంతంగా ప్రవేశపెట్టారు. అయితే ఉపగ్రహాన్ని నిర్దేశిత ప్రదేశంలో ఉంచిన తర్వాత పై భాగం సీ25కు ఎలాంటి క్రియాశీలక పాత్ర లేదు. దీంతో దానిని వెనక్కి రప్పించే ప్రక్రియను ఇస్రో చేపట్టింది. ఆ రాకెట్ అట్లాంటా సముద్రంలో పడుతుందని భావిస్తూ, అది తిరిగి భూ వాతావరణంలోకి ప్రవేశించే సమయాన్ని జూలై 30న సాయంత్రం 5.38 గంటలుగా అంచనా వేసింది. సాధారణంగా రాకెట్ దశ తన పని పూర్తి చేసిన వెంటనే భూమిపై పడిపోవాల్సిన అవసరం లేదు.



## దిమాగీ నక్సల్స్‌తో జాగ్రత్త: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ:** 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. దిమాగీ నక్సల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. దిమాగీ నక్సల్స్ పదాన్ని ఆయన పూర్తిగా వివరించలేదు కానీ, వారిని గుర్తించి, వేరు చేయాలని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. దిమాగీ నక్సల్స్ ఓ కొత్త రకమైన శత్రువు అన్నట్లు ఆయన తెలిపారు. మావోయిస్టు మైండ్‌సెట్ ఉన్న వ్యక్తులు ఇప్పుడు దేశ రాజకీయాల్లో భాగస్వామ్యం అవుతున్నారని, కొందరు ప్రభుత్వ కమిటీల్లోనూ అడ్వైజర్‌లగా విధులు నిర్వర్తిస్తున్నారని, మావోయిస్టు ఐడియాలజీ దేశ విధానాలపై ప్రభావం చూపిందని, దట్టమైన అడవుల్లో ఉండే నక్సల్స్‌ను అంతం చేశామని, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని రక్షించామని, సాయుధ నక్సలైట్లు అంతం అయినా, దిమాగీ నక్సల్స్ మాత్రం అలాగే ఉన్నారని ప్రధాని అన్నారు. ఆ నక్సల్స్ దేశంలో హింస, అల్లర్లు సృష్టిస్తున్నారని మోదీ ఆరోపించారు. సమాజాన్ని తమ తప్పుడు మార్గంలోకి తీసుకెళ్లేందుకు విభిన్న వ్యూహాలను అమలు చేస్తుంటారని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## ఎరుపు రంగు బంధానీ తలపాగ ప్రత్యేకత

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఇతరుల్ని ఆకర్షించే విషయంలో ముందుంటారు. ఏవైనా వేడుకలు జరిగేటప్పుడు.. అందరి కళ్లూ ఆయనపైనే ఉంటాయి కాబట్టి.. తనదైన ప్రత్యేకతను చాటు కునేందుకు డ్రెస్‌లు, తలపాగాల విషయంలో ప్రత్యేక దృష్టి పెడతారు. అలానే ఈసారి 80వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకట్టుకునే దుస్తులతో పాటు ధరించే తలపాగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోదీ ఈ వేడుకల్లో క్లాసిక్ ఆఫ్-వైట్ కుర్తా-పైజామా, బ్రౌన్ స్లీవ్‌లెస్ జాకెట్‌తో కనిపించగా, తలకు ఎరుపు రంగు బంధానీ తలపాగతో అందర్నీ ఆకర్షించారు.

టై-అండ్-డై సఫా ముదురు ఎరుపు రంగు, చక్కటి తెలుపు, పసుపు రంగు చుక్కలతో అలంకరించిన తలపాగతో మెరిశారు. ఆయన భుజం వరకు జాలువారే ఆ తలపాగ అందర్నీ అమితంగా ఆకర్షించింది. అందుకు అనుగుణంగా పాకెట్‌కి త్రివర్ణ పాకెట్ స్క్వేర్‌ను జతచేశారు. చారిత్రాత్మక 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి ధరించిన వస్త్రధారణ భారతదేశపు స్వదేశీ వస్త్ర వారసత్వాన్ని చాటిచెప్పింది.

**ఆ స్ఫూర్తిని ప్రోత్సహించారు..** గత దశాబ్ద కాలంగా, స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ధరించే తలపాగా ఫ్యాషన్‌కు అతీతంగా, భారతదేశపు విభిన్న ప్రాంతీయ హస్తకళలకు ప్రతీకాత్మక నిదర్శనంగా నిలుస్తోంది. ప్రధానంగా గుజరాత్, రాజస్థాన్‌లలో పాతు కుపోయిన టై-అండ్-డై బంధానీ సాంకేతికత, కళాత్మక నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈసారీ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల కోసం కూడా ఈ ప్రతిష్టాత్మక వస్త్ర కళారూపాన్ని ఎంచు కోవ డం ద్వారా, ప్రధానమంత్రి భారతీయ హస్తకళను ప్రదర్శిస్తూ, ప్రపంచ వేదికపై 'వోకల్ ఫర్ లోకల్' స్ఫూర్తిని ప్రోత్సహించారు. కాగా, 2014లో ప్రధాని మోదీ, ప్రకాశవంతమైన ఎరుపు రంగు బంధేజ్ తలపాగాకు భిన్నమైన ఆకుపచ్చ తోకను జతచేసి స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ఒక కొత్త ఒరవడిని సృష్టించారు. అప్పటి నుండి, ఆయన ధరించే తలపాగాలు ఎర్రకోట వేడుకలలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూసే దృశ్యాలలో ఒకటిగా మారిపోయింది.

## కోటి మంది యువతకు ఏఐ స్కిల్స్ నేర్పిస్తాం

ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం పెరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశంలో ఉన్న యువత కూడా ఆ టెక్నాలజీలో నిష్ణాతులు కావాలని ప్రభుత్వం ఆశిస్తున్నది. దీని కోసం రాబోయే ఏడాదిలోగా దేశవ్యాప్తంగా సుమారు కోటి మంది యువతకు ఏఐ స్కిల్స్ నేర్పించనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఢిల్లీలోని ఎర్రకోట నుంచి ఇవాళ ఆయన జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. భారత్‌లో ప్రస్తుతం సుమారు రెండున్నర లక్షల స్టార్టప్‌లు ఉన్నాయని, ఇటీవల తమ ప్రభుత్వం ఏఐ ఇంపాక్ట్ సదస్సును నిర్వహించిందని, ఏఐ పరిధి చాలా త్వరగా విస్తరిస్తోందని, ఎర్రకోట నుంచి దేశ యువతకు ఓ ప్రకటన చేస్తున్నానని, రాబోయే సంవత్సర కాలంలో దేశంలోని కోటి మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో నైపుణ్యాన్ని నేర్పించనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఏఐ ప్రపంచంలో ఆ యువతను బలోపేతం చేయనున్నట్లు చెప్పారు. సప్త ధార విజన్‌లో భాగంగా టెక్నాలజీ, ఇన్నోవేషన్‌ను మూడవ శక్తిగా పరిగణిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ, స్పేస్, రోబోటిక్స్, డేటా సెంటర్ల రంగం వేగంగా విస్తరిస్తోందని, కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతకు ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మేడిన్ ఇండియా 6జీ దేశంలోని ప్రతి మూలకు చేరుకోవాలని, ఇదే తమ లక్ష్యమని మోదీ అన్నారు.

## ఎర్రకోటపై తొలిసారి ప్రతిధ్వనించిన వందేమాతర గీతం

చరిత్రాత్మక ఘటన చోటుచేసుకున్నది. వందేమాతరం గేయాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇవాళ పూర్తి స్థాయిలో ఆ గీతాన్ని పాడారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఆ గేయాన్ని పాడడం ఇదే మొదటిసారి. వందేమాతరం గీతాన్ని రాసి 150 ఏళ్లు పూర్తి అవుతోంది. భారత స్వాతంత్య్ర ఉద్యమంలో ఈ గేయం కీలక పాత్ర పోషించింది. దేశ ప్రజల్లో ఆ పాట జాగృతి నింపింది. ప్రధాని మోదీ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తర్వాత ఎర్రకోటపై వందేమాతర గీతం ప్రతిధ్వనించింది. తొలుత 21 గన్ సెల్యూట్ చేశారు. 1721 ఫీల్డ్ బ్యాటరీ సెర్మోనియల్ గ్రూపు ఈ సెల్యూట్ నిర్వహించారు. 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్ వాడారు. ఆర్మీ బ్యాండ్ ద్వారా వందేమాతరాన్ని ఆలపించారు. ఎర్రకోట వేదికపై రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు పూలవర్షం కురిపించాయి. ఓ హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని మోసుకెళ్లింది. మరో హెలికాప్టర్ వందేమాతరం గీతం రాసిన జెండాను తీసుకెళ్లింది. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత మొదటిసారి వందేమాతరం గీతాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు.


























# స్వయం సమృద్ధి భారత్ దిశగా అడుగులు.. 2047 నాటికి వికసిత్ భారత్

**ఢిల్లీ :** దేశం స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇతర దేశాలపై ఆధారపడకుండా సొంత సామర్థ్యాలను పెంచుకోవడం, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడం ద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శనివారం ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా 'వందే మాతరం' నినాదం మార్మోగు తోందని, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోందని మోదీ అన్నారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత 12 ఏళ్లలో దేశం అనేక రంగాల్లో గణనీయమైన మార్పును సాధించిందని ప్రధాని చెప్పారు. గత 5-7 దశాబ్దాల్లో సాధించలేకపోయిన లక్ష్యాలను రానున్న 5-7 ఏళ్లలో పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆలోచనా విధానంలోనూ, లక్ష్యాల సాధనలోనూ సంస్కరణలు చేపట్టాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం, సామర్థ్యమే దేశానికి అతిపెద్ద బలమని అన్నారు.

### 'ఆత్మనిర్భర్ భారత్' కీలకం

భారత్ ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటపడాలని మోదీ స్పష్టం చేశారు. 'మేక్ ఇన్ ఇండియా', 'స్వదేశీ', 'లోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాలకు ప్రజలు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. దేశ అవసరాలను దేశీయంగానే తీర్చుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

సెమీకండక్టర్ రంగంలో స్వావలంబన సాధించేందుకు భారత్ కీలక అడుగులు వేస్తోందని చెప్పారు. ఇప్పటికే మూడు సెమీకండక్టర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయని తెలిపారు. దేశ ఇంధన భద్రతకు అణుశక్తి కీలకమని ప్రధాని పేర్కొన్నారు. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ దశాబ్దంలో ఐదు కొత్త అణు రియాక్టర్లను ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాల్సి ఉందని మోదీ అన్నారు. దేశ అభివృద్ధికి యువతే అతిపెద్ద లబ్ధిదారులుగా నిలుస్తారని పేర్కొన్నారు. స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, సాంకేతిక రంగాల్లో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

### ప్రపంచంలో భారత్‌కు పెరుగుతున్న గౌరవం

భారత్ ప్రపంచంలో విస్తృతంగా ఆమోదం పొందిన, గౌరవనీయమైన దేశంగా ఎదుగుతోందని ప్రధాని అన్నారు. స్థిరమైన రాజకీయ వ్యవస్థ, బలమైన ప్రభుత్వం, చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థ, రాజ్యాంగం దేశ బలానికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు.2014 నుంచి దాదాపు 40 దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, వాణిజ్య భాగస్వామ్యాలు కుదుర్చుకుందని తెలిపారు. ఇటీవల కుదిరిన వాణిజ్య ఒప్పందాల ద్వారా దేశీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు భారీ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు.

### సంక్షోభాల్లోనూ దేశం ముందడుగు

కరోనా మహమ్మారి, యుద్ధాలు, అంతర్జాతీయ అనిశ్చితి వంటి అనేక సవాళ్లు ఎదురైనా భారత్ తన అభివృద్ధి ప్రయాణాన్ని కొనసాగించిందని మోదీ అన్నారు. ఒకప్పుడు 'ఫ్రాజైల్ ఫైవ్' దేశాల్లో ఒకటిగా ఉన్న భారత్ ఇప్పుడు ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని పేర్కొన్నారు.

గత 12 ఏళ్లలో రక్షణ ఉత్పత్తి దాదాపు నాలుగు రెట్లు



పెరిగిందని, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తి దాదాపు ఐదు రెట్లు పెరిగిందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలోనూ భారీ వృద్ధి సాధించామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు పెరిగినప్పటికీ భారత రైతులపై ఆ ప్రభావం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ప్రధాని చెప్పారు. ప్రపంచ సంక్షోభాల ప్రభావాన్ని ఎదుర్కొంటూనే దేశం తన సామర్థ్యంతో ముందుకు సాగుతోందన్నారు.

### 700 నగరాలకు పైప్డ్ గ్యాస్

12 ఏళ్ల క్రితం కేవలం 70 నగరాలకే పైప్డ్ గ్యాస్ సౌకర్యం ఉండగా, ఇప్పుడు 700 నగరాలకు విస్తరించిందని మోదీ తెలిపారు. దేశవ్యాప్తంగా 1.75 కోట్ల కుటుంబాలు పైప్డ్ గ్యాస్ కనెక్షన్లతో అనుసంధానమయ్యాయని చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం, ప్రతి మనసులో దేశభక్తి ఉండాలని ప్రధాని ఆకాంక్షించారు. దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధులకు నివాళులర్పిస్తూ.. వారి కలలను సాకారం చేసే దిశగా ప్రతి భారతీయుడు పనిచేయాలని పిలుపునిచ్చారు. కాగా, ఎర్రకోట వేడుకల్లో తొలిసారిగా పూర్తి 'వందే మాతరం' గీతం ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశంలోని వివిధ వర్గాలకు చెందిన దాదాపు 5,000 మంది ప్రత్యేక అతిథులు స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ విక్రయాలకు అడ్డుకట్ట పడేనా?

- నిషేధం ఉన్నా.. నగరంలో యథేచ్ఛగా విక్రయాలు
- రోడ్లపై, కాలువల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు
- పశువుల ప్రాణాలకు ముప్పు.. పట్టించుకోని అధికారులు!



**శ్రీకాకుళం:** ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తున్నా.. శ్రీకాకుళం నగరంలో మాత్రం అవి కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిషేధిత పాలిథిన్ కవర్ల విక్రయాలు, వినియోగం యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. అధికారులు తనిఖీలు, జరిమానాల పేరుతో అప్పుడప్పుడు హడావుడి చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని నగరవాసులు అంటున్నారు.

### మార్కెట్ నుంచి వీధి వ్యాపారి వరకు..

నగరంలోని ప్రధాన మార్కెట్లు, కూరగాయలు, పండ్ల దుకాణాలు, హోటళ్లు, చిరు వ్యాపార కేంద్రాలు మొదలుకొని పెద్ద వ్యాపార సంస్థల వరకు ప్లాస్టిక్ కవర్ల వినియోగం సర్వసాధారణంగా మారింది. వినియోగదారులు కూడా వస్తువులు తీసుకునేందుకు ప్లాస్టిక్ కవర్లనే కోరుతుండటంతో వ్యాపారులు వాటిని అందిస్తున్నారు. ఫలితంగా ప్రతి వీధిలోనూ ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయి.

### రోడ్లే డంపింగ్ యార్డులా..

చెత్తకుండీలు ఉన్నా.. వాటిని వినియోగించకుండా పలువురు రోడ్ల పక్కన, కాలువల వద్ద, ఖాళీ ప్రదేశాల్లో ప్లాస్టిక్ కవర్లను పడేస్తున్నారు. వర్షం కురిసినప్పుడు ఇవి కాలువల్లోకి చేరి మురుగునీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయి. దీంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కార్పొరేషన్ చేస్తున్న ప్రయత్నాలకు ప్లాస్టిక్ వ్యర్థాలు సవాల్‌గా మారుతున్నాయి.

### తనిఖీలు ఎక్కడ?

నిషేధిత ప్లాస్టిక్ విక్రయించే దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే నగరంలో తరచుగా తనిఖీలు జరగడం లేదని, ఒకవేళ తనిఖీలు జరిగినా కొద్దిమంది వ్యాపారులపై చర్యలతోనే అధికారులు సరిపెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో జరిమానాల భయం లేకుండా ప్లాస్టిక్ విక్రయాలు సాగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.

### పండగల వేళ మరింత పెరిగే అవకాశం

పండగలు, ప్రత్యేక రోజుల్లో మార్కెట్లలో కొనుగోళ్లు పెరిగే కొద్దీ ప్లాస్టిక్ కవర్ల వినియోగం కూడా మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటి నుంచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మార్కెట్లు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, కూరగాయలు-పండ్ల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించాలని నగరవాసులు కోరుతున్నారు.

### ఆవులకు ప్లాస్టిక్.. ఎవరి బాధ్యత?

రోడ్ల పక్కన పడేసిన ప్లాస్టిక్ కవర్లలో ఆహార పదార్థాల అవశేషాలు ఉండటంతో పశువులు వాటిని తింటున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు కడుపులోకి వెళ్లడంతో పశువులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది. మనం నిర్లక్ష్యంగా పడేసిన ఒక్క ప్లాస్టిక్ కవర్ ఓ మూగజీవి ప్రాణానికి ముప్పుగా మారుతోంది.

### నిబంధనలు కఠినమే.. అమలు ఎక్కడ?

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం నిబంధనలు విధించింది. నిషేధిత ప్లాస్టిక్ తయారీ, నిల్వ, విక్రయం, వినియోగంపై చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉంది. అయినా శ్రీకాకుళం నగరంలో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు బహిరంగంగానే లభిస్తుండటం అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇప్పటికైనా శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి.. ప్లాస్టిక్ విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక నిషేధం కాగితాలకే పరిమితమవుతుందా? అన్నది నగరవాసుల్లో చర్చనీయాంశంగా మారింది.

## శ్రీశైలంలో నేటి నుంచి శ్రావణ మాసోత్సవాలు



**అమరావతి :** శ్రీశైలంలో ఆగస్టు 13 నుండి వచ్చే నెల సెప్టెంబర్ 12 వరకు నెల రోజుల పాటు శ్రావణ మాసోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ పవిత్ర మాసంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, ఆర్జిత సేవలు మరియు విశేష ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు సామూహిక, గర్భాలయ అభిషేకాలు, కుంకుమార్చనలు, శని, ఆది, సోమవారాల్లో స్పర్శ దర్శనాలు ఉంటాంటాయి. 2,3,4వ శుక్రవారాల్లోసామూహిక వరలక్ష్మి వ్రతాలు ఉంటాయి. కాగా, దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్‌లు ఏర్పాటు చేశారు.

## అమరావతి నిర్మాణంలో మరో మైలురాయి



**అమరావతి:** ఆంధ్ర ప్రదేశ్ ప్రజా రాజధాని అమరావతి నిర్మా ణంలో బుధవారం మరో కీలక ఘట్టం జరిగిందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. అమరావతికి అత్యంత కీలకమైన రహదారిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేయడం చారిత్రాత్మకమని హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అండదండలతో, సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమరావతిని అద్భుత నగరంగా తీర్చిదిద్దేందుకు వేగంగా చర్యలు తీసుకుంటోందన్నారు. రాజధాని కోసం 33,000 ఎకరాల భూములను త్యాగం చేసిన రైతాంగానికి, ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆటంకాలను అధిగమించి, వేగవంత మైన అభివృద్ధితో అమరావతి మళ్లీ రూపుదిద్దుకుంటోందని వ్యాఖ్యానించారు. అతి తక్కువ సమయంలో ఆధునిక వసతులతో రోడ్డును అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల క్వార్టర్స్, పరిశ్రమలు, ప్రముఖ విద్యాసంస్థల ఏర్పాటుతో అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాల్లో ఒకటిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు విజన్, సంకల్పబలం వల్లనే ఇది సాధ్యమైందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కొనియాడారు.

## ప్రైవేట్ ట్రైన్‌కు బ్రాండ్ పేరు.. దేశంలో తొలిసారి




**ఢిల్లీ :** దేశంలోనే తొలి ప్రైవేట్ రైలు పేరు తేజస్. ఈ రైలును ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ప్రారంభించింది. ఇది లక్నో-ఢిల్లీ మధ్య నడుస్తుంది. ఇప్పుడు ఈ రైలును స్ప్రైట్ తేజస్ ఎక్స్‌ప్రెస్ అని పిలువనున్నారు. ఈ ప్రకటన హక్కులను ఆరునెలల కాలానికి ఐఆర్‌సీటీసీ కల్పించింది. దీంతో ఈ రైలును 'స్ప్రైట్ తేజస్ ఎక్స్‌ప్రెస్' పిలవాలని నార్త్ ఈస్టర్న్ రైల్వే సూచించింది. దేశంలో ఒక రైలుకు బ్రాండ్ పేరు పెట్టడం ఇదే మొదటిసారి. సూపర్‌ఫాస్ట్ రైలు అయిన దీనిలో ఏసీతో పాటు అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. దీనిలో ఆహార, పానీయాలు, ఇన్ఫోటైన్‌మెంట్ సేవలు కల్పిస్తారు. అదేవిధంగా గ్రూప్ బుకింగ్ చేసుకోవచ్చు. సమావేశాలు, వివాహాలు, ఏదైనా ఈవెంట్ కోసం 78 సీట్ల ఏసీ చైర్ కార్‌ను వినియోగించుకోవచ్చు. ఈ ప్రైవేట్ రైలు ట్రాకులు, మౌలిక సదుపాయాలు వినియోగించు కుంటున్నం దుకు అయ్యే ఖర్చును ఐఆర్‌సీటీసీ భారతీయ రైల్వేకు చెల్లిస్తుంది. దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ రైలు అయిన తేజస్‌ను ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ 2021, డిసెంబర్ 3న ప్రారంభించారు.

## 3,718 మొబైల్ యాప్‌లు బ్లాక్ వెల్లడించిన కేంద్రం

**న్యూఢిల్లీ :** వినియోగదారులను మోసం చేశాయన్న ఆరోపణలతో మోసపూరిత రుణ యాప్‌లతో సహా మొత్తం 3,718 మొబైల్ యాప్‌లను కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం లోక్‌సభకు తెలిపారు. ఈ ఏడాది జూన్ 30 వరకు ఐటీ చట్టం-2000లోని 69(ఏ), 79(3)(బీ) సెక్షన్ల కింద మోసపూరిత రుణ యాప్‌లతో సహా మొత్తం 3,718 మొబైల్ యాప్‌లను భారతీయ సైబర్ క్రైమ్ సమన్వయ సెంటర్ నిలిపివేసింది(బ్లాక్ చేసింది) అని ఒక లిఖితపూర్వక సమాధానంలో ఆయన చెప్పారు. వివిధ పోలీసు విభాగాల నివేదికల ప్రకారం 15.75 లక్షలకు పైగా సిమ్ కార్డులు, 5.77 లక్షల ఐఎంఈఐ నంబర్లను కేంద్రం బ్లాక్ చేసిందని మంత్రి తెలిపారు.

## పత్రికా స్వేచ్ఛ భవితవ్యాన్ని తేల్చనున్న సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ:** చట్ట సభ్యుల విశేషాధికారాల పరిధి, పత్రికా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్య హక్కు, భావ ప్రకటనా స్వేచ్ఛ దాని ప్రభావానికి సంబంధించిన కీలక అంశంపై విచారణను ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం అక్టోబర్ ఆరవ తేదీ నుంచి ప్రారంభించనున్నదని సుప్రీంకోర్టు బుధవారం తెలిపింది. 2003లో తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ కే కలిముత్తు జర్నలిస్ట్ ఎన్ రవితో పాటు ఆరుగురు జర్నలిస్టుల అరెస్ట్‌కు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కోర్టును ఆశ్రయించగా, పరస్పర విరుద్ధమైన తీర్పుల దృష్ట్యా ఈ వ్యవహారాన్ని ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి సిఫార్సు చేసింది. ప్రాథమిక హక్కులే ప్రాధాన్యత సంతరించుకోవాలని ఒక తీర్పు పేర్కొనగా, పార్లమెంటరీ విశేషాధికారాల కంటే ప్రాథమిక హక్కులు తక్కువ స్థాయివని 1965 నాటి తీర్పు పేర్కొంది.

# న్యాయ వ్యవస్థకే షాక్..!

## నకిలీ సర్టిఫికెట్లతో 105 మంది లాయర్లు

- 35 ఏళ్లుగా నకిలీ డిగ్రీలతో ప్రాక్టీస్.. హైకోర్టు ఆదేశాలతో 39 మందిపై ఎఫ్ఐఆర్‌లు



**ప్రయాగ్‌రాజ్:** న్యాయాన్ని కాపాడాల్సిన న్యాయవాదులే నకిలీ విద్యార్హత పత్రాలతో ఏళ్ల తరబడి కోర్టుల్లో ప్రాక్టీస్ చేస్తున్న ఘటన ఉత్తరప్రదేశ్‌లో సంచలనం రేపుతోంది. ఫోర్జరీ సర్టిఫికెట్ల ఆధారంగా న్యాయవాదులుగా చలామణి అవుతున్న 105 మంది వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. దేశవ్యాప్తంగా న్యాయవాదుల విద్యార్హతలను పరిశీలించేందుకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేపట్టిన వెరిఫికేషన్‌లో ఈ అక్రమాలు బయటపడినట్లు సమాచారం. తనిఖీల్లో కొందరు న్యాయవాదులు కేవలం ఎల్ఎల్‌బీ డిగ్రీనే కాకుండా 10వ తరగతి, డిగ్రీ సర్టిఫికెట్లను సైతం నకిలీవిగా సృష్టించినట్లు గుర్తించారు.

**35 ఏళ్లుగా నకిలీ డిగ్రీతో ప్రాక్టీస్!**

ఈ వ్యవహారంలో ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబీ జిల్లాకు చెందిన అమర్‌సింగ్ అనే వ్యక్తి ఉదంతం తీవ్ర విస్మయానికి గురిచేస్తోంది. నకిలీ విద్యార్హత ధ్రువపత్రాల ఆధారంగా ఆయన ఏకంగా 35 ఏళ్ల పాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసినట్లు వెల్లడైంది. అలహాబాద్ విశ్వవిద్యాలయం పేరుతో నకిలీ డిగ్రీ పత్రాలను ఉపయోగించినట్లు తనిఖీల్లో తేలినట్లు సమాచారం.

**హైకోర్టు ఆగ్రహం.. పోలీసులకు ఆదేశాలు**

కోర్టు ప్రాంగణాల్లోనే నకిలీ విద్యార్హతలతో న్యాయవాదులుగా చలామణి అవుతున్న ఘటనపై అలహాబాద్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో ఏమాత్రం ఉపేక్షించకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో ప్రయాగ్‌రాజ్ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఉత్తరప్రదేశ్ బార్ కౌన్సిల్ సమర్పించిన 105 మంది అనుమానిత నకిలీ న్యాయవాదుల జాబితాను పరిశీలించిన పోలీసులు.. కేవలం మూడు రోజుల్లోనే 39 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు సమాచారం. మిగిలిన 66 మంది వ్యవహారంపైనా దర్యాప్తు కొనసాగుతోంది. వారి విద్యార్హతలు, డిగ్రీల జారీ వివరాలు, బార్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్‌కు సమర్పించిన పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. నకిలీ డిగ్రీలతో న్యాయవాదులుగా చలామణి అవుతున్న వారి వ్యవహారం బయటపడటం.. న్యాయ వ్యవస్థలో విద్యార్హతల ధ్రువీకరణపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతోంది.

## ప్రభుత్వ స్కూళ్లలో ఇక ఇడ్లీ- సాంబార్

**ఢిల్లీ :** విద్యార్థులకు ఢిల్లీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పీఎం పోషణ్ మెనూలో భాగంగా ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల్లో ఇడ్లీ-సాంబార్ వడ్డించనున్నారు. ఆగస్టు 24 నాటికి ఇడ్లీ-సాంబార్‌ను తప్పనిసరిగా అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీలను ప్రభుత్వం ఆదేశించింది. పీఎం పోషణ్ సవరించిన మెనూ ప్రకారం రాగి హల్వా స్థానంలో గోధుమ పిండి, శనగ మసాలా, అలాగే వెజిటబుల్ దలియా (గోధుమ రవ్వ ఉప్మా) స్థానంలో జొన్నలు, సజ్జలను చేర్చారు. దీనితో పాటు రాబోయే రెండు వారాల్లో విద్యార్థులకు ఇడ్లీ-సాంబార్‌ను అందించనున్నారు. ఆగస్టు 24 నాటికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని విద్యా శాఖ పాఠశాలలను, అమలు చేసే ఏజెన్సీలను ఆదేశించింది. సవరించిన మెనూలోని చాలా అంశాలు తక్షణమే అమల్లోకి వస్తున్నప్పటికీ, ఇడ్లీ-సాంబార్ అమలును వెంటనే చేపట్టాల్సిన అవసరం లేదని ప్రభుత్వం తెలిపింది. ఇడ్లీ తయారీకి ప్రత్యేక పరికరాలు, పదార్థాలు, రవాణా సదుపాయాలు, శిక్షణ పొందిన సిబ్బంది తదితర అవసరాల రీత్యా దీని అమలుకు రెండు వారాల గడువు ఇచ్చారు. అయితే వారంలో ఆరు రోజులు మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# 70 లక్షలకో ఉద్యోగం.. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాగోతం




**రాంచీ:** జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగ నియామక ప్రక్రియలో జరిగిన కుంభకోణంపై విద్యార్థులు కొన్ని వారాలుగా ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమారు 20 మందిని ఆ రాష్ట్ర క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ అరెస్ట్ చేసింది. వారిలో పరీక్షల నిర్వహణ ఏజెన్సీ అయిన టీడీపీఎల్ మార్కెటింగ్ మేనేజర్ అభయ్ తివారీ ఒకరు. ఆయన ఉద్యోగ నియామకాల్లో జరిగిన అవకతవకలపై పోలీసులకు వెల్లడించారు.

తాము అడిగిన డబ్బులు చెల్లించినవారికి ఉద్యోగం ఇప్పించేందుకు ప్రణాళిక చేపట్టాం. దీనిలో టీడీపీఎల్ డైరెక్టర్ రామ్‌వీర్ సింగ్, జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ ఎల్ ఖియాంగ్టే, జేపీఎస్‌సీ సభ్యులు అజితా భట్యాచార్య, డాక్టర్ జమాల్ అహ్మద్, డాక్టర్ అనిమా హన్సదా భాగస్వాములుగా ఉన్నారు. ఏజెంట్లు, మధ్యవర్తులు అభ్యర్థులను ఖరారు చేసేవారు. వారిని ఒక ఏజెంట్ ఆదిత్య పాండే టీడీపీఎల్ రామ్‌వీర్ సింగ్‌కు పరిచయం చేశారు. ఆయన వారిని కమిషన్ సభ్యుల వద్దకు పంపి ఇంటర్వ్యూ బోర్డును ఫిక్స్ చేసుకుని ఫైనల్ మార్కులు పెరిగేలా ప్రణాళిక రచించాం అని అభయ్ వెల్లడించారు.

జేపీఎస్‌సీ నిర్వహించిన 12, 13 పరీక్షల్లోని లెవల్స్‌ను బట్టి ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 15 లక్షల వరకు తీసుకున్నాం. అలా ఇంటర్వ్యూ వరకు సుమారు రూ. 60 లక్షల నుంచి రూ. 70 లక్షల వరకు వసూలు చేశాం అని తెలిపారు. ఈ స్కామ్ ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన ముగ్గురి పేర్లను వెల్లడించారు. వారు.. పోలీస్ సూపరింటెండెంట్ రాబిన్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శైలేష్ సింగ్, డిప్యూటీ జైలర్ రాజేశ్ కుమార్ రజక్. వీరిని లాలూ యాదవ్ అనే ఏజెంట్ తీసుకురాగా, వారిని రామ్‌వీర్ సింగ్, అజితా భట్టాచార్య బోర్డుతో ఇంటర్వ్యూ ఫిక్స్ చేశారని పేర్కొన్నారు. దీనిలో ఎగ్జామ్ కంట్రోలర్ శ్వేతా గుప్తా, పతంజలి కోచింగ్ సెంటర్ ఆపరేటర్ రవికుమార్ పాలుపంచుకున్నారని తెలిపారు.

డబ్బులను వివిధ వ్యక్తుల చేరవేసేవారు. అజితా భట్టాచార్యకు పంపాల్సినవి ఆమె పీఏ బ్రిజ్‌రామ్‌కు ఇచ్చారు. ఖియాంగ్టేకు ఇవ్వాల్సినవి ధర్మేంద్ర అనే వ్యక్తి ద్వారా ఇచ్చేవారు అని పేర్కొన్నారు. అలాగే చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పరీక్షలో కూడా స్కామ్ చేశామని, ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 10 లక్షల చొప్పున వసూలు చేశామని వెల్లడించారు. కాజల్ భారతి అనే అభ్యర్థి నుంచి రూ. 10 లక్షలు తీసుకుని అజితా భట్టాచార్య బోర్డు ఇంటర్వ్యూను ఫిక్స్ చేశామని అభయ్ పోలీసులకు వివరించారు. పోలీసులు ఇప్పటికే జేపీఎస్‌సీ మాజీ చైర్మన్ ఖియాంగ్టేను అరెస్ట్ చేశారు. అజితా భట్టాచార్య, డాక్టర్ జమాల్ అహ్మద్, డాక్టర్ అమిమా హన్సదా కమిషన్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. వీరికి సీఐడీ సమన్లు జారీ చేసి, మాజీ చైర్మన్‌కు సంబంధించిన అంశాలపై విచారించింది.



# జగన్ పర్యటనలో జన హోరు



**కర్నూలు :** వైసీపీ అధినేత జగన్ కర్నూలు పర్యటన జన సంద్రాన్ని తలపించింది. పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. జగన్ పర్యటనలో అడగడుగునా పోలీసు ఆంక్షలను విధించారు. కర్నూలు జిల్లా కారాగారంలో ఉన్న ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించేందుకు జగన్ ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. అనుమతులు లేకపోయినా అక్కడి నుంచి భారీ ర్యాలీతో కర్నూలు బయల్దేరారు. దీంతో పలు వాహనాల రాకపోకలు స్తంభించాయి. ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు హెచ్చరించినా.. వైసీపీ నాయకులు, కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు.

# ప్రయాణంలో ప్రయాస



**మెట్రో నగరాల్లో ఉదయాన్నే లేవగానే కనిపించేది గడియారం ముల్లు కంగారే. ఒకచేత్తో ఇంట్లో వంట పాత్రల సవ్వడి, మరోచేత్తో ఆఫీసు బ్యాగు సర్దుకునే హడావుడి. నగరాల్లో నివసించే ఉద్యోగినుల జీవితం ప్రతిరోజూ ఒక రోలర్ కోస్టర్ రైడ్‌ను తలపిస్తుంది. ఇల్లేమో నగరం చివరన, ఉద్యోగం నగరం నడిబొడ్డున. రోజూ ఆఫీస్‌కి వెళ్లడానికే కనీసం రెండు మూడు గంటల సమయం ప్రయాణానికే కేటాయించాల్సి వస్తుంటుంది. ఈ సుదీర్ఘ ప్రయాణమే వారి శారీరక, మానసిక ఆరోగ్యాలను గుల్ల చేస్తున్నది. టూవీలర్‌తో ట్రాఫిక్‌లో యుద్ధం, కికిరిసిన బస్సులు, మెట్రోల్లో ప్రయాణం చేయడం వాళ్లకు ప్రసవ వేదనలా మారుతున్నది.**

సమయానికి ఆఫీసుకు చేరుకోవాలనే కంగారు ఒకటైతే, ప్రయాణంలో ఎదురయ్యే పొగ, దుమ్ము, విపరీతమైన శబ్దాలు వారి నరాలను పిండేస్తున్నాయి. గంటల తరబడి ఒకే భంగిమలో కూర్చోవడం లేదా నిలబడి ప్రయాణించడం వల్ల చాలామంది మహిళలు చిన్న వయసులోనే అనారోగ్యాల బారిన పడుతున్నారు. ప్రయాణంలో ఎక్కువ కుదుపులకు గురవ్వడం వల్ల స్పాండిలైటిస్, లోయర్ బ్యాక్ పెయిన్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.

ప్రయాణంలోనే సగం శక్తి ఖర్చయిపోవడంతో ఆఫీసులో శ్రద్ధగా పనిచేయలేకపోతున్నారు. అలసిపోయి ఇంటికి తిరిగి వచ్చాక ప్రశాంతంగా విశ్రాంతి తీసుకునే వెసులుబాటు కూడా వాళ్లకు ఉండదు. ఇంటి పనులు, పిల్లల చదువులు, వంట వార్పు ఆమె చూసుకోవాల్సిందే! శారీరక అలసట వల్ల కుటుంబ సభ్యులతో సరదాగా గడిపే సమయం కరువవుతున్నది. రాత్రివేళల్లో నిద్రలేమి సమస్యతో సతమతమవుతున్నారు. దీంతో అటు ఆఫీసులో పూర్తిస్థాయిలో రాణించలేక, ఇటు ఇంట్లోనూ ప్రశాంతంగా ఉండలేక నిరంతరం నలిగిపోతున్నారు.

ఉద్యోగం చేస్తూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే మహిళల ఆకాంక్షను ఈ ప్రయాణ బడలిక అణచివేస్తున్నది. ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే..వారానికి రెండు రోజులైనా వర్క్ ఫ్రమ్ హోమ్ లేదా ఫ్లెక్సిబుల్ టైమింగ్స్ ఇచ్చే కంపెనీలనైనా ఎంచుకోవాలి లేదంటే తోటి ఉద్యోగులతో కలిసి కార్ పూలింగ్ అయినా చేయాలి. ఇంటి పనులు, పిల్లల బాధ్యతల్లో పురుషులనూ భాగస్వామ్యం చేయాలి. మహిళా సాధికారత అంటే కంపెనీలు కేవలం ఉద్యోగాలు ఇస్తే సరిపోదు, వాళ్లు ఆరోగ్యంగా, ప్రశాంతంగా పనిచేసే వాతావరణాన్ని, మౌలిక సదుపాయాలను కల్పించినప్పుడే పరిపూర్ణమవుతుంది.

# ఈ సీజన్‌లోనూ వ్యాప్తి చెందుతున్న డెంగ్యూ..

వర్షాకాలంలోనే ఎక్కువగా కనిపించే డెంగ్యూ ఇప్పుడు వేసవికాలంలోనూ నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా డెంగ్యూ అంటే వర్షాలు, నిల్వ నీరు గుర్తుకు వస్తాయి. అయితే మారుతున్న వాతావరణ పరిస్థితులు, తీవ్ర ఉష్ణోగ్రతలు, ఆకస్మిక వర్షాలు, పెరుగుతున్న తేమ కారణంగా డెంగ్యూ వ్యాప్తి కాలం విస్తరిస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో వేసవిలో వచ్చే జ్వరం, శరీర నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇటీవలి సంవత్సరాల్లో వాతావరణ మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఎండలు తీవ్రరూపం దాల్చిన తర్వాత అకస్మాత్తుగా వర్షాలు కురవడం, ఆ తర్వాత తేమ పెరగడం వంటి పరిస్థితులు దోమల పెరుగుదలకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో చిన్నచిన్న నీటి నిల్వలు డెంగ్యూ వ్యాప్తికి కారణమవుతున్నాయి. ఫలితంగా గతంలో తక్కువ ప్రమాద ప్రాంతాలుగా భావించిన ప్రాంతాల్లో కూడా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి.

**ప్లేట్‌లెట్లు మాత్రమే కాదు..** డెంగ్యూ నిర్ధారణ అయినప్పుడు చాలా మంది ముందుగా ప్లేట్‌లెట్‌ల సంఖ్య తగ్గడంపైనే దృష్టి పెడతారు. అయితే వ్యాధి తీవ్రతను నిర్ణయించేది కేవలం ప్లేట్‌లెట్‌ల స్థాయే కాదు. రక్తనాళాల నుంచి ద్రవం లీక్ అవడం, అంతర్గత రక్తస్రావం, అవయవాల పనితీరు దెబ్బతినడం వంటి సమస్యలను తీవ్రమైన డెంగ్యూకు సంకేతాలుగా పరిగణిస్తారు. డెంగ్యూ ప్రమాదకరంగా మారే ముందు కొన్ని హెచ్చరిక సంకేతాలు కనిపిస్తాయి. ముఖ్యంగా జ్వరం తగ్గుతున్న సమయంలో ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. తీవ్రమైన కడుపు నొప్పి అలాంటి ముఖ్యమైన సంకేతాల్లో ఒకటి. సాధారణ అసౌకర్యం డెంగ్యూలో కనిపించినప్పటికీ, నిరంతరంగా పెరుగుతున్న కడుపు నొప్పి లేదా నీరు, ఆహారం తీసుకోలేని పరిస్థితి ఏర్పడితే అది తీవ్రమైన డెంగ్యూకు సూచనగా భావించాలి. రక్తనాళాల నుంచి ద్రవం బయటకు రావడం వల్ల పొత్తికడుపులో ద్రవం చేరి ఈ సమస్యలు తలెత్తుతాయి.

**చిగుళ్లు, ముక్కు నుంచి రక్తస్రావం..** చిగుళ్ల నుంచి, ముక్కు నుంచి రక్తస్రావం కావడం లేదా మూత్రం, మలంలో రక్తం



కనిపించడం కూడా ప్రమాద సంకేతాలే. శరీరంలో రక్తం గడ్డకట్టే ప్రక్రియ దెబ్బతినడం, రక్తనాళాలు బలహీనపడటం వల్ల అంతర్గత రక్తస్రావం సంభవించే అవకాశం ఉంటుంది. చర్మం కింద గాయాల మాదిరిగా నల్లని మచ్చలు కనిపించినా జాగ్రత్త అవసరం. శ్వాస వేగంగా తీసుకోవడం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటం కూడా తీవ్రమైన పరిస్థితికి సంకేతం అవుతాయి. రక్తనాళాల నుంచి లీక్ అయిన ద్రవం ఊపిరితిత్తుల్లో చేరితే శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయి. డెంగ్యూ బాధితుడికి శ్వాసలో ఇబ్బంది కనిపిస్తే అత్యవసర వైద్యసహాయం అవసరం. తరచూ వాంతులు కావడం, విరేచనాలు అవడం కూడా నిర్లక్ష్యం చేయకూడని లక్షణాలు. రోజులో మూడు లేదా అంతకంటే ఎక్కువసార్లు వాంతులు అవుతున్నట్లయితే శరీరం ఇన్‌ఫెక్షన్‌ను తట్టుకోలేకపోతోందనే సంకేతంగా భావించాలి. వెంటనే వైద్య సలహా తీసుకోవడం మంచిది.

**అకస్మాత్తుగా ఇలా జరిగితే..** కొంతమంది రోగుల్లో జ్వరం తగ్గిన తర్వాత ఆరోగ్యం మెరుగుపడినట్లు అనిపించినా అకస్మాత్తుగా తీవ్రమైన బలహీనత, అలసట, ఆందోళన లేదా చిరాకు కనిపిస్తాయి. ఇది నిజమైన కోలుకోవడం కాదు. ఇలాంటి పరిస్థితిని డెంగ్యూ తీవ్ర దశకు చేరుతున్న సంకేతంగా పరిగణించాలి. వేసవిలో జ్వరం వస్తే సాధారణ వైరల్ ఫీవర్‌గా భావించి నిర్లక్ష్యం చేయకుండా, పై హెచ్చరిక లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులను నివారించవచ్చు.



# దోసు పెంచు గురూ!

**మారిన కాలంతో పాటు గుండె సమస్యలు సైతం పెరుగుతున్నాయి. ముఖ్యంగా గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రాణాంతక పరిస్థితులు తలెత్తుతున్నాయి. దీంతో, గుండె ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరంటూ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని భారీగా తగ్గించుకోవాలంటే ప్రస్తుత మార్గదర్శకాల కంటే 3 నుంచి 4 రెట్లు ఎకువ వ్యాయామం అవసరమని కొత్త అధ్యయనం చెబుతుంది.**

సాధారణంగా వారానికి 150 నిమిషాల వ్యాయామం సరిపోతుందని నిపుణులు చెబుతారు. కానీ, గుండె ఆరోగ్యానికి వారానికి 560 నుంచి 610 నిమిషాల వరకు వ్యాయామం అవసరమని బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్‌లో పబ్లిష్ అయిన ఓ పరిశోధన వెల్లడించింది. ఈ పరిశోధన ప్రకారం.. వారానికి 150 నిమిషాల వ్యాయామం చేసేవారిలో గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం కేవలం 8% నుంచి 9% మాత్రమే తగ్గింది. గుండె జబ్బుల ప్రమాదాన్ని 30% కంటే ఎకువ తగ్గించుకోవాలంటే వారానికి కనీసం 560 నుంచి 610 నిమిషాల తీవ్రమైన వ్యాయామం (వేగంగా నడవడం, పరిగెత్తడం, సైక్లింగ్ మొదలైనవి) అవసరం.

అధ్యయనంలో పాల్గొన్న వారిలో కేవలం 12% మంది మాత్రమే ఈ స్థాయిని చేరుకోగలిగారు. అందరికీ ఒకే రకమైన వ్యాయామ ప్రణాళిక సరిపోదని, వ్యాయామ లక్ష్యాల్ని వ్యక్తి కార్డియోరెస్పిరేటరీ ఫిట్‌నెస్ ఆధారంగా నిర్ణయించాలని పరిశోధకులు సూచిస్తున్నారు. తకువ ఫిట్‌నెస్ ఉన్నవారు 20% గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి వారానికి 370 నిమిషాలు వ్యాయామం చేయాల్సి వస్తే, మంచి ఫిట్‌నెస్ ఉన్నవారు 340 నిమిషాలు చేస్తే సరిపోతుందట. అంటే, తకువ ఫిట్‌నెస్ ఉన్నవారు వారానికి మరో 30 నుంచి 50 నిమిషాలు అదనంగా శ్రమించాల్సి ఉంటుంది.

ఒకేసారి వారానికి 600 నిమిషాల వ్యాయామం చేయడం సాధ్యం కాకపోవచ్చు. ప్రస్తుతం వారానికి 150 నిమిషాలు చేస్తున్నట్లయితే, దాన్ని నెమ్మదిగా రోజురోజుకూ 10-15 నిమిషాలు పెంచుకుంటూ వెళ్లడం మంచిది. ఎకువ వ్యాయామం చేయడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గిందని కచ్చితంగా నిర్ధారించకున్నా, కానీ రెండిటి మధ్య బలమైన సంబంధం ఉందని మాత్రం తేల్చిచెబుతున్నారు పరిశోధకులు. వేగంగా నడవడం, సాధారణ సైక్లింగ్, తోటపని, రన్నింగ్, ఈత కొట్టడం, ఏరోబిక్స్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్ లాంటి క్రీడలు ఆడటం, ఆఫీసులో లిఫ్ట్‌కు బదులు మెట్లు వాడటం, రోజూ నడిచే అలవాటు చేసుకోవడం, సుదీర్ఘ సమయం ఒకే చోట కూర్చోకుండా మధ్యలో విరామం తీసుకోవడం వల్ల కూడా ఫలితం ఉంటుందని వారు సూచిస్తున్నారు.

# డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే సిరప్ విక్రయాలు



**నిజం న్యూస్, ఢిల్లీ :** దగ్గు మందులతోసహా సిరప్ ఆధారిత మందుల ఓవర్-ది-కౌంటర్(వైద్యుని ప్రిస్క్రిప్షన్‌ను లేకుండా నేరుగా కొనుగోలు చేసే) అమ్మకాలను నిలిపివేయడానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంగళవారం ఔషధ నియంత్రణ నిబంధనలను సవరించింది. వీటి కొనుగోలుకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. జూన్ 9న ఆరోగ్య మంత్రిత్వశాఖ నోటిఫై చేసిన డ్రగ్స్ రూల్స్, 1945 సవరణ ద్వారా అమల్లోకి తెచ్చిన డ్రగ్స్(ఐదవ సవరణ) నిబంధనలు 2026 కింద ఈ మార్పు జరిగింది. డ్రగ్స్ అండ్ కాస్మటిక్స్ చట్టం, 1940 నిబంధనల నుంచి మినహాయింపు పొందిన ఔషధాల క్యాటగిరీల్లో పేర్కొన్న షెడ్యూల్ కే నుంచి సిరప్‌లు అనే పదాన్ని సవరించిన నిబంధనల కింద తొలగించారు.

దీని ఫలితంగా సిరప్ తయారీ ఇక మినహాయింపులకు నోచుకోదు. ఔషధ నియంత్రణ నిబంధనలకు లోబడి ఉండాల్సి ఉంటుంది. గతంలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నేరుగా మెడికల్ దుకాణాల్లో వినియోగదారులకు అందు బాటులో ఉన్న దగ్గు మందు సహా ఇతర సిరప్‌లు ఇక లభిం చవు. వాటి కొనుగోలుకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఇక తప్పనిసరి. ఔషధ నియంత్రణకు సంబంధించి దేశంలో అత్యున్నత సాంకేతిక సంస్థ డ్రగ్స్ టెక్నికల్ సలహా బోర్డుతో సంప్రదించిన తర్వాతే ఈ సవరణ చేసినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది.

# యోగ సాధన.. నిర్వాహణ పటిమ!



**సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః**
**సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్**

**యోగాభ్యాసానికి ప్రశాంతమైన ప్రదేశం, స్థిరమైన సుఖాసనం అవసరం. స్థిరాసనం సిద్ధించాక, బాహ్య ప్రపంచం నుంచి దృష్టిని మళ్లించి, చిత్తవృత్తిని నిరోధించి, సాధించవలసిన లక్ష్యంపై మాత్రమే దృష్టిని కేంద్రీకరించాలి. స్థిరాసనంపై కూర్చొని యోగాన్ని అనుష్ఠించిన సాధకుని అంతఃకరణం పరిశుద్ధమవుతుంది, అంటాడు కృష్ణపరమాత్మ.**

శరీరాన్ని భూమిపై సమంగా, వెన్నెముకను నిటారుగా నిలిపి, వీపు, మెడ, తల ఒకే సరళరేఖలో స్థిరంగా, అచలంగా (కదలకుండా) ఉంచాలి. అలాగే కటిభాగం నుంచి మెడ వరకు ఉండే శరీరాన్ని కూడా స్థిరంగా ఉంచాలి. అంటే శరీరంలోని వివిధ అంగాలనూ సహజస్థితిలో నిశ్చలంగా ఉంచాలే కానీ, బిగించకూడదు. అదే సమంగా ఉంచడం అనిపించుకుంటుంది. తర్వాత దిక్కులు చూడకుండా, నాసికాగ్రమును చూస్తూ కనులు మూసుకోవాలి. కనులు మూయడం వల్ల బాహ్యజగత్తుతో బంధాలు తెగిపోతాయి. నాసికాగ్రాన్ని చూడటం అంటే ముక్కుచివరనని కొందరు, భ్రూమధ్యమం అని కొందరు చెబుతారు. కానీ, ఈ రెండిటి వల్ల తలనొప్పి కలుగుతుందే తప్ప దృష్టి స్థిరంగా ఉండదు, లక్ష్యంపై కేంద్రీకృతం కాదు. ప్రతీకాత్మకంగా చూస్తే నాసిక సత్యానికి ప్రతీక అనుకోవచ్చు. సత్యమే భగవంతుడు కాబట్టి సత్యనిష్ఠపై దృష్టిని కేంద్రీకరించాలి. అలాగే భ్రూమధ్యం ప్రాణవృత్తులకు నిలయం. కాబట్టి ప్రాణవృత్తులపై దృష్టిని నిలపాలి. దానితో మనసు చంచలతను వీడి ప్రశాంతమవుతుంది. అనుకూలంగా లేని ప్రదేశంలో, నిలుచొని లేదా పడుకొని ధ్యానం చేయడం తగదని చెపుతున్నాడు కృష్ణపరమాత్మ.

ఈ శ్లోకం ఆధ్యాత్మిక ఉన్నతికి, వ్యక్తిత్వ పరిణతికి, జీవన ప్రయోజనాన్ని సిద్ధింపచేసుకునేందుకు మార్గదర్శనం చేస్తూనే భౌతిక జీవన వికాసానికి కూడా ఉపకరిస్తుంది. యాజమాన్య నిర్వహణ, నాయకత్వ లక్షణాలు, కార్యనిర్వహణ లాంటి అంశాలనూ పరోక్షంగా ప్రస్తావిస్తున్నది. 'సమం కాయశిరోగ్రీవం' అనడం వ్యక్తిత్వ సమతుల్యతకు ప్రతీకగా నిలుస్తుంది. శరీరం, మెడ, తలను ఒకే సరళరేఖలో ఉంచమని చెప్పడం, ద్వారా సంస్థలో దార్శనికత, వ్యూహరచన, వ్యూహాన్ని ఆచరణలో పెట్టడం అన్నీ ఒకే దిశలో సాగాలని సూచిస్తుంది. శిరస్సు దార్శనికతకు, మెడ సమాచార వ్యవస్థ, వ్యూహాత్మకతకు, శరీరం కార్యాచరణకు ప్రతీకలుగా నిలుస్తాయి. వీటిమధ్య సమన్వయం ఉంటేనే సంస్థ ఆశించిన ఫలితాన్ని ఇస్తుంది. అచలం, స్థిరం అనేది సంస్థలో స్థిరత్వాన్ని సూచిస్తుంది. స్థిరత్వం అంటే మారని విలువలు, అనువైన విధానాలుగా చెప్పుకోవచ్చు. నిరంతరం మారే నిర్ణయాలు, విధానాలు, ఉద్యోగులూ వినియోగదారులలో అయోమయాన్ని కలిగిస్తాయి. సమర్థత కలిగిన నాయకుడు సుస్థిరమైన విలువలను కలిగి ఉంటాడు. నాయకుడి వివేకవంతమైన నిర్ణయాలు లక్ష్య సాధనలో దృఢత్వాన్ని ప్రకటిస్తాయి. 'సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం' అనడం లక్ష్యంపై ఏకాగ్రతకు ప్రతీక. ఏకాగ్రచిత్తంతో అచంచల దీక్షతో కృషి చేస్తేనే లక్ష్యాన్ని చేరుకుంటాం. ఒకేసారి వివిధమైన కార్యాలను సంకల్పించకుండా ప్రాధాన్య క్రమంలో ఒకదాని తర్వాత మరొకదానిని పూర్తిచేయడం వల్ల సమర్థంగా కార్య నిర్వహణ జరుగుతుంది. అవసరంలేని కార్యాన్ని ఎంత ప్రభావవంతంగా నిర్వహించినా అది నిరుపయోగమే. ఇతరులు చేసే విమర్శలపై దృష్టిని పెడితే మన లక్ష్యానికి దూరమవుతాం. ఒకరితో పోల్చుకోవడం కన్నా నిబద్ధతతో లక్ష్యంవైపు సాగడం మిన్న అంటారు.

యోగసాధనకు ప్రశాంతమైన స్థలం ఎలాగైతే అవసరమవుతుందో అలాగే పని స్థలంలో ప్రశాంతతనిచ్చే సరైన వాతావరణం ఉండాలి. దీనినే సంస్థ సంస్కృతి అనీ, ఉత్పాదకత కలిగిన పని స్థలమనీ, రక్షణ, భద్రతనిచ్చే కార్యస్థలమనీ చెప్పుకొంటాం. కార్యసాధనలో భావోద్వేగ నిర్వహణ చాలా ప్రముఖమైనది. దానినే ఇంద్రియ నియంత్రణగా చెబుతున్నది భగవద్గీత. కోపం, భయం, అసూయాద్వేషాలు, అహంకార మమకారాలు ఇలాంటి భావోద్వేగాలు మనసును లక్ష్యం నుంచి మళ్లిస్తాయి. బాహ్య ప్రపంచం నుంచి మనసును మరలించడం అంటే ఈ భావోద్వేగాలకు లోనుకాకుండా ఉండటం. దీనిని భావోద్వేగ నియంత్రణగా చెప్పుకోవచ్చు. నాయకత్వం నైతిక విలువలకు కట్టుబడి ఉండటమే అంతఃకరణ శుద్ధిగా భావించాలి.

యోగసాధన వల్ల అంతఃకరణ శుద్ధి జరుగుతుందని చెపుతుంది గీత. నిజాయితీ, పారదర్శకత, బాధ్యతాయుత ప్రవర్తన, విలువల ఆధారిత నిర్ణయాల లాంటివి అంతఃకరణ శుద్ధి కలిగిన నాయకుడి లక్షణాలుగా భావించాలి. ఇవి లేకుండా సాధించిన గెలుపు తాత్కాలికంగా ప్రయోజనం కలిగించినా శాశ్వత లక్ష్యానికి దూరం చేస్తాయి.

## సొరకాయ చపాతీ కావలసిన పదార్థాలు

**గోధుమపిండి : ఒక కప్పు, సొరకాయ తురుము: ఒక కప్పు, పచ్చిమిర్చి: రెండు, కొత్తిమీర, కరివేపాకు తురుము: కొద్దిగా, జీలకర్ర: ఒక టీస్పూన్, మిరియాల పొడి: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, కారం: ఒక టీస్పూన్, నూనె: రెండు టేబుల్ స్పూన్లు.**

**తయారీ విధానం :** ఒక గిన్నెలో గోధుమపిండి, సొరకాయ తురుము, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర, కరివేపాకు, జీలకర్ర, మిరియాలపొడి, ఉప్పు, కారం వేసి బాగా కలిపి కొంచెం కొంచెం నీళు పోస్తూ ముద్దలా కలపాలి. చివరగా ఒక టేబుల్ స్పూన్ నూనెవేసి మరోసారి కలిపి పది నిమిషాలు పక్కనపెట్టాలి. పిండి మిశ్రమాన్ని చిన్నచిన్న ముద్దలుగా చేసుకుని పిండివేస్తూ చపాతీలు ఒత్తుకోవాలి. స్టవ్‌మీద పెనం పెట్టి వేడయ్యాక చపాతీలను రెండు వైపులా నూనెవేస్తూ కాల్చుకుంటే వేడివేడి సొరకాయ చపాతీలు సిద్ధం.





# గాయాలు, నొప్పులను తగ్గించే దివ్యౌషధం పసుపు

**కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, క్రీడల సమయంలో కలిగే గాయాల వల్ల వచ్చే ఇబ్బందులను తగ్గించేందుకు చాలాకాలంగా పసుపును సహజ ఔషధంగా ఉపయోగిస్తున్నారు. భారతీయ వంటగదిలో సాధారణంగా కనిపించే ఈ మసాలాకు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, ఔషధ గుణాలు ఉన్నాయని పలు పరిశోధనలు సూచించాయి. తాజాగా వచ్చిన ఓ అధ్యయనం ప్రకారం.. క్రీడల వల్ల కలిగే కొన్ని గాయాల నొప్పిని తగ్గించడంలో పసుపులోని క్రియాశీల పదార్థం కర్కుమిన్ ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడైంది. యురోపియన్ రివ్యూ ఫర్ మెడికల్ అండ్ ఫార్మకాలాజికల్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనంలో, పసుపులో ఉండే కర్కుమిన్ గాయాల వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పరిశోధకులు గుర్తించారు. దాదాపు మూడు వారాల కంటే తక్కువ వ్యవధిలోనే కర్కుమిన్ తీసుకున్న రగ్బీ క్రీడాకారుల్లో నొప్పి, అసౌకర్యం తగ్గినట్లు అధ్యయనం పేర్కొంది. ఈ ప్రభావం పారాసిటమాల్, ఐబుప్రోఫెన్ వంటి సాధారణ నొప్పి నివారణ మందులతో పోల్చదగినదిగా ఉన్నట్లు వెల్లడించింది.**

### రగ్బీ క్రీడాకారులపై పరిశీలన..

ఈ పరిశోధన కోసం ఇటలీలోని మిలాన్ నగరానికి దక్షిణంగా ఉన్న పియాచెంజా క్లబ్‌కు చెందిన 50 మంది రగ్బీ క్రీడాకారులను పరిశీలించారు. వీరంతా ఎముకలు లేదా కండరాలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నవారు. పరిశోధకులు వారిని రెండు గ్రూపులుగా విభజించారు. ఒక గ్రూపులోని క్రీడాకారులకు రోజుకు రెండుసార్లు ఒక గ్రాము కర్కుమిన్ ఎక్స్‌ట్రాక్ట్ టాబ్లెట్లను గరిష్ఠంగా 10 రోజుల పాటు ఇచ్చారు. మరో గ్రూపులోని వారికి నొప్పి నివారణ మందులను అందించారు. ఈ రెండు గ్రూపులను పరిశీలించిన తర్వాత, కర్కుమిన్ తీసుకున్నవారిలో గాయాల వల్ల కలిగే నొప్పి, అసౌకర్యం తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. పసుపుకు పసుపు రంగును అందించే కర్కుమిన్ దాని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలకు ప్రధాన కారణంగా భావిస్తారు. శరీరంలో వాపును తగ్గించడంలో ఇది సహాయపడే అవకాశం ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అందువల్ల తీవ్రమైన శారీరక శ్రమతో సంబంధం ఉన్న ఎముకలు, కండరాల సమస్యల్లో కర్కుమిన్ ఆధారిత సహజ ఉత్పత్తులు నొప్పిని తగ్గించేందుకు ఉపయోగపడే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు.

### ప్రత్యామ్నాయం కాదు..

కర్కుమిన్‌ను కీళ్ల వాపు, ఆర్థరైటిస్, గుండె సంబంధిత సమస్యలు, ఇతర ఆరోగ్య పరిస్థితుల్లో సహజ పరిష్కారంగా ఉపయోగించవచ్చనే ఆసక్తి చాలాకాలంగా ఉంది. అయితే ఈ అధ్యయనంలో ప్రధానంగా క్రీడాకారుల్లో ఎముకలు, కండరాలకు సంబంధించిన సమస్యలు, వాటి వల్ల కలిగే నొప్పిపైనే దృష్టి పెట్టారు. కర్కుమిన్ తీసుకున్నవారు సూచించిన చికిత్సను కొనసాగించే అవకాశం కూడా ఎక్కువగా ఉన్నట్లు ఈ అధ్యయనం వెల్లడించింది. అయితే పసుపు లేదా కర్కుమిన్‌ను సాధారణ నొప్పి నివారణ మందులకు ప్రత్యామ్నాయంగా స్వయంగా ఉపయోగించడం కంటే, వైద్యుల సలహాతో తీసుకోవడం మంచిది. గతంలో జరిగిన కొన్ని పరిశోధనలు పసుపులోని కర్కుమిన్ జ్ఞాపకశక్తి, డిప్రెషన్ వంటి అంశాలపై కూడా ప్రభావం చూపిస్తుందని సూచించాయి. అయితే ఈ పరిశోధన ప్రధానంగా క్రీడా గాయాలు, ఎముకలు, కండరాల నొప్పి, వాపు తగ్గింపుపైనే దృష్టి పెట్టింది.

### జీర్ణ సమస్యలకు సైతం చెక్..

పసుపు వినియోగానికి భారత్, చైనాలో వేల సంవత్సరాల చరిత్ర ఉంది. ఆయుర్వేదంలో కూడా పసుపుకు ఎంతోకాలంగా ప్రాధాన్యం ఉంది. జీర్ణక్రియకు సహాయపడటం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడం వంటి ప్రయోజనాలు పసుపుతో ముడిపడి ఉన్నాయి. అలాగే పసుపులోని కొన్ని పదార్థాలకు యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నట్లు కూడా నిపుణులు చెబుతున్నారు. ఇవి రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పసుపులోని కర్కుమిన్ క్రీడల సమయంలో కలిగే కొన్ని ఎముకలు, కండరాల సమస్యల వల్ల వచ్చే నొప్పి, వాపులను తగ్గించడంలో ఉపయోగపడే అవకాశం ఉంది. అయితే పసుపు అన్ని రకాల గాయాలకు లేదా నొప్పులకు నొప్పి నివారణ మందుల కంటే మెరుగైనదని నిర్ధారించడానికి మరింత విస్తృతమైన పరిశోధనలు అవసరమని నిపుణులు చెబుతున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశ సమైక్యత - సమగ్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహమ్మద్



**సత్తెనపల్లి న్యూస్ :** మాతృభూమి విముక్తి కోసం వలస పాలకులైన ఆంగ్లేయులతో పోరాడి ఈనాడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా - స్వాతంత్ర్యాలను మనకు ప్రసాదించిన మన స్వాతంత్ర్య సమరయోధుల అపూర్వ త్యాగాలను, అసమాన ధైర్య సాహసాలను మనం గుర్తు చేసుకోవటమే కాకుండా భవిష్యతు తరాలకు అందజేసేందుకు కృషి సల్పాలని ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్ ఉద్భోధించారు. గుంటూరులోని కేర్ డెంటల్ కళాశాలలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తరువాత విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కళాశాల డీన్ డాక్టర్ షేక్ మహబూబ్ అధ్యక్షత వహించగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత కార్యక్రమాన్ని నిర్వహించారు. చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, 'మన కోసం కాకుండా, దేశం కోసం మనం' అనే సందేశాన్ని మనకిచ్చిన మన స్వాతంత్ర్య సమరయోధుల సందేశాన్ని మనం గుర్తుంచుకుని దేశ సమైక్యత, సమగ్రతల పరిరక్షణకు, దేశ ప్రజల మధ్య సఖ్యత, సామరస్యం, సోదర భావం మరింతగా బలోపేతం చేసేందుకు భారతీయులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వలస పాలకులతో పోరాడిన పలువురు స్వాతంత్ర్య సమరయోధుల పోరాట చరిత్రలను దృశ్యమానంగా ఆయన సభికులకు వివరించారు. చివరగా కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి. నవ్య వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది.

## టీటీడీ ఎస్వీబీసీ రూ.20 లక్షల విరాళం



**సత్తెనపల్లి న్యూస్ :** పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలోని 'శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి' ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కుటుంబ సభ్యులు రూ. 20 లక్షల భారీ విరాళాన్ని అందజేశారు.డాక్టర్ కోడెల శివప్రసాద్ ఆశయ సాధనలో భాగంగా ఆయన మనవళ్లు చిరంజీవి కోడెల గౌతమ్ రూ. 10 లక్షలు, చిరంజీవి కోడెల జేయాదిత్య రూ. 10 లక్షల చొప్పున ఈ విరాళాన్ని సమకూర్చారు.శుక్రవారం తిరుమలలోని టీటీడీ ఈవో కార్యాలయంలో డాక్టర్ కోడెల శివరాంకృష్ణ, టీటీడీ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీ ముద్దాడ రవిచంద్రను కలిసి విరాళానికి సంబంధించిన డిమాండ్ డ్రాఫ్ట్ లను నేరుగా అందజేశారు. పేదలకు ఉచిత వైద్య సహాయం అందించే పవిత్ర లక్ష్యంతో టీటీడీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ముందుకు వచ్చి విరాళం అందించిన డాక్టర్ కోడెల కుటుంబాన్ని టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర ప్రత్యేకంగా అభినందించారు. శ్రీవారి భక్తులు, దాతలు టీటీడీ చేపడుతున్న ఇలాంటి అనేక సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు మరింతగా సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## ప్రజాస్వామ్యంలో దాడులు సరైన విధానం కాదు

**సత్తెనపల్లి న్యూస్ :** ప్రజాస్వామ్యంలో దాడులు, ప్రతిదాడులు ఎంతమాత్రం సరైన విధానం కాదని, న్యాయవాది గద్దల చిన్న కోటేశ్వరరావు (చినకోటయ్య)పై దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు న్యాయవాదులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ముప్పాళ్ల గ్రామానికి చెందిన న్యాయవాది, సత్తెనపల్లి బార్ అసోసియేషన్ సభ్యుడైన చినకోటయ్యపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న నాయకులు, ఆదివారం సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న చినకోటయ్యను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరికైనా అభిప్రాయ భేదాలు, రాజకీయ విభేదాలు లేదా వ్యక్తిగత వివాదాలు ఉంటే చట్టపరమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలి తప్ప దాడులకు దిగడం సరికాదన్నారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించడమే సరైన మార్గమని స్పష్టం చేశారు. ఈ దాడి ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితుడికి తగిన న్యాయం చేయాలని కోరారు. చినకోటయ్యను పరామర్శించిన వారిలో లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, మాదంశెట్టి వేదాద్రి తదితరులు ఉన్నారు.

### ఇరువర్గాల ఘర్షణలో వ్యక్తి బలి, ముగ్గురికి తీవ్ర గాయాలు



**సత్తెనపల్లి న్యూస్ :** స్థల వివాదం కారణంగా సత్తెనపల్లిలోని సుగాలి కాలనీలో ఇరువర్గాల మధ్య తలెత్తిన వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసింది. స్థానిక సుగాలి కాలనీలో శనివారం స్థలానికి సంబంధించిన పాత కక్షల నేపథ్యంలో రెండు వర్గాల ప్రజలు కర్రలతో పరస్పరం దాడులకు తెగబడ్డారు. ఈ ఘర్షణలో తీవ్రంగా గాయపడిన చిన్న బాలాజీ నాయక్ అనే వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. దాడిలో మరో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడటంతో, స్థానికులు వెంటనే స్పందించి వారిని సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఘటన పై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని, పరిస్థితులు మరింత వికటించకుండా కాలనీలో బందోబస్తు ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సత్తెనపల్లిలో ఘనంగా త్రివర్ణ పతాక ర్యాలీ, వృక్షారోప

- ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ డా. కృతికా శుక్లా
- విద్యార్థులతో కలిసి ర్యాలీలో భాగస్వామ్యం.. ప్రతిభావంతులకు సర్టిఫికెట్ల ప్రదానం



**సత్తెనపల్లి న్యూస్ :** పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లి ప్రాంగణంలో గురువారం దేశభక్తి, పర్యావరణ స్పృహ ప్రతిబింబించేలా పలు కార్యక్రమాలు విలక్షణంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్, ఐఏఎస్ అధికారి డా. కృతికా శుక్లా ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యాలయ ప్రిన్సిపాల్ జగదీశ్ కుమార్ గుప్తా ఆమెకు హృదయపూర్వక స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు.

**దేశభక్తి ఉప్పొంగిన త్రివర్ణ పతాక ర్యాలీ**

కార్యక్రమం భవ్యమైన త్రివర్ణ పతాక ర్యాలీతో ప్రారంభమైంది. కలెక్టర్ డా. కృతికా శుక్లా విద్యార్థులతో కలిసి స్వయంగా ర్యాలీలో పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ జెండాలు చేతబూని విద్యార్థులు చేసిన నినాదాలతో ప్రాంగణమంతా దేశప్రేమ ఉప్పొంగింది. విద్యార్థుల్లో జాతీయ ఐక్యత, సమగ్రత మరియు కర్తవ్యబోధను పెంపొందించడానికి ఈ ర్యాలీ దోహదపడింది.

**హరిత విద్యాలయం వైపు అడుగులు**

ర్యాలీ అనంతరం ప్రాంగణంలో విస్తృత స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్ డా. కృతికా శుక్లా స్వయంగా మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం నాటిన ప్రతి మొక్కను ఇంట్లోని కుటుంబ



సభ్యుడిలా సంరక్షించాలి. నేడు నాటే చిన్న మొక్క రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలిని, నీడను, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందిస్తుందిఅని పిలుపునిచ్చారు.

**ప్రతిభావంతులకు సర్టిఫికెట్ల ప్రదానం**

వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేసి సత్కరించారు. కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక రంగాలు, పర్యావరణ పరిరక్షణ, నాయకత్వ లక్షణాలలో విద్యార్థులు ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.

**కలెక్టర్ ప్రశంసలు:** కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లిలో విద్యా వాతావరణం, క్రమశిక్షణ, పరిపాలనా సమర్థత ప్రశంసనీయం. విద్యతో పాటు సంస్కారం, పర్యావరణ స్పృహను పెంపొందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీ జగదీశ్ కుమార్ గుప్తా మరియు ఉపాధ్యాయ బృందం కృషి అభినందనీయం. ప్రిన్సిపాల్ జగదీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, కలెక్టర్ విద్యాల యానికి వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలతో పాటు బాధ్యతాయుతమైన, దేశభక్తి కలిగిన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు. దేశభక్తి, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల ప్రోత్సాహాల కలయికగా సాగిన కార్యక్రమం కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లి చరిత్రలో ఒక స్మరణీయ అధ్యాయంగా నిలిచింది.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి**



**సత్తెనపల్లి న్యూస్ :** సత్తెనపల్లి స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి డాక్టర్ సుధీర్ భార్గవ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎందరో మహనీయులు, త్యాగధనుల అమూల్యమైన పోరాట ఫలితంగానే 1947 ఆగస్టు 15న మన దేశానికి బ్రిటిష్ పాలన నుండి విముక్తి లభించిందని గుర్తు చేశారు. ఆ అమరుల స్మృత్యర్థం, స్వాతంత్ర్యం సిద్ధించిన చారిత్రాత్మక దినానికి గుర్తుగా ప్రతి ఏటా ఆగస్టు 15న దేశవ్యాప్తంగా మువ్వన్నెల జెండా వందనం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, వార్డు స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల బాధ్యులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జై భీమ్ జై జీవన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు




**ముప్పాళ్ల, సత్తెనపల్లి న్యూస్ :** స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, దేశ అభివృద్ధి, సమాజ శ్రేయస్సు, చట్టాలను గౌరవించడం, బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించడం ద్వారా స్వాతంత్ర్య స్ఫూర్తిని కొనసాగించాలని ఎంపిపి కళ్ళం వీర భాస్కర రెడ్డి , తెదేపా మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు లు సూచించారు. శనివారం జై భీమ్ జై జీవన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కందుల జార్జ్ ఆధ్వర్యంలో జరిగిన 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి ప్రసంగించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్లోని 300 మంది విద్యార్థులతో ప్రారంభమైన ర్యాలీ ముప్పాళ్ల మండల కేంద్రం వరకు సాగింది . మండల కార్యాలయాల నిదుట ప్రధాన రహదారిపై విద్యార్థులచే...భారతీయ పౌరుడైన నేను బాధ్యత కలిగిన పౌరునిగా నా వ్యక్తిగతంగా కానీ, నా దేశ ప్రజలకు కానీ ఏ విధమైన హాని కలిగించే మత్తు పదార్థములను, డ్రగ్స్, మాదక ద్రవ్యాలను వినియోగించకూడదని ప్రమాణం చేస్తున్నాను. నా దేశ అభివృద్ధికి ఆటంకంగా మారిన మాదక ద్రవ్యాల వినియోగం నుండి రక్షించుటకు ప్రయత్నిస్తాను అని, నా దేశ ప్రజల్లో మాదక ద్రవ్యాల మహమ్మారిపై అవగాహన చైతన్యం కలిగిస్తూ వాటి నిర్మూలనే లక్ష్యంగా నా వంతు కృషి చేస్తానని మీ అందరి సమక్షంలో భరతమాత సాక్షిగా, జాతీయ జెండా సాక్షిగా, నా ఆత్మ సాక్షిగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమములో పాల్గొన్న ఎస్ఐపి అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని, విద్యపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. కార్యక్రమం లో మధిర రామ్ మోహన్ రెడ్డి,చెల్లి ముసలయ్య, రుద్రపాటి రామకృష్ణ, సుబ్బు మాదిగ,కట్టుకూరి భాగ్యరాజు, రుద్రపాటి చంద్రశేఖర్, గద్దల ఏసుదాసు, పలుకూరి రామారావు, నేలటూరి బాలకృష్ణ, నేలటూరి సుధాకర్, కిన్నెర రమేష్,గాడికోయ కాలేబు, చింతపల్లి లాజరు తదితరులున్నారు.



## జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి న్యూస్ :** సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్ మరియు రఘురామ్‌నగర్ ప్రజావేదిక నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆదివారం మిక్కిలి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... జాతీయ జెండా మన ఐక్యతకు చిహ్నమని, దేశ భవిష్యత్తుకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాల పోరాటం, తరాల ఉద్యమం మరియు ఎందరో మహనీయుల ఆత్మబలిదానాల ఫలితమే నేటి స్వాతంత్ర్యమన్నారు. నాటి సమరయోధుల ఆశయ సాధనలో భాగంగా దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తూ, సమాజంలోని అన్ని వర్గాల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. 'వికసిత్ భారత్' నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రజావేదిక నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. అనంతరం, పేదల పెన్నిధిగా ప్రజల్లో చెరగని ముద్ర వేసి, పార్లమెంట్ సభ్యునిగా మరియు రాజ్యసభ సభ్యునిగా ఉభయ సభల్లోనూ ప్రజా సమస్యలపై బలంగా గొంతు విప్పిన కీర్తిశేషులు లాల్ జాన్ బాషా వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, వార్డు మరియు గ్రామ స్థాయికి చెందిన పలువురు కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య స్ఫూర్తిని కొనసాగిద్దాం



**సత్తెనపల్లి న్యూస్ :** సత్తెనపల్లిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వేడుకగా, ఘనంగా జరిగాయి. నరసరావుపేట రోడ్డులోని క్రైమ్ కౌంటర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సత్తెనపల్లి డి.ఎస్.పి ఎం.వి. కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొని, జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రైమ్ కౌంటర్ ఎడిటర్ కే. వరప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎడిటర్ కే. వరప్రసాద్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కార్యాలయ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు


























# అంగరంగ వైభవంగా కన్నా లక్ష్మీనారాయణ జన్మదినం

**గుంటూరు, సత్తెనపల్లిన్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు మరియు వారి 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థాన స్వర్ణోత్సవ సంబరాలు గుంటూరు శ్రీ కన్వెన్షన్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్ర నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు.

**సర్వమత ప్రార్థనలు:** జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.

**కేక్ కటింగ్:** కార్యకర్తలు, అభిమానుల కేరింతల మధ్య శ్రీ కన్వెన్షన్ నందు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కన్నా లక్ష్మీనారాయణ కట్ చేసి శుభాకాంక్షలు అందుకున్నారు.

**బాణాసంచా పేలుళ్లు:** అభిమానులు ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీ ఎత్తున టపాసులు పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**నాయకులు, ప్రముఖుల ప్రశంసల వర్షం :** ఈ వేడుకలో కూటమి టీడీపీ, బీజేపీ, జనసేన ముఖ్య నేతలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కన్నా లక్ష్మీనారాయణ సేవలను కొనియాడారు. పదవులు కాదు ప్రజల విశ్వాసమే కన్నా సంపాదించుకున్న అసలైన ఆస్తి. ఐదు దశాబ్దాల ప్రజాజీవితమే అతిపెద్ద రాజకీయ విశ్వవిద్యాలయం. కాలం మారింది, నియోజకవర్గాలు మారాయి కానీ ఆయనపై ప్రజల్లో ఉన్న అభిమానం మాత్రం మారలేదు.



**చింతకాయల అయ్యన్న పాత్రుడు శాసనసభ స్పీకర్:** ఒక్కసారి గెలవడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో ఆరుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడం సామాన్యమైన విషయం కాదు. ఆరుసార్లు విజయం సాధించిన కన్నా లక్ష్మీనారాయణ జీవితం నేటి యువ నాయకత్వానికి ఒక గొప్ప ఆదర్శం.

**కె. అచ్చెన్నాయుడు (మంత్రి):** 1989, 1994, 1999, 2004లో పెదకూరపాడు నుంచి, 2009లో గుంటూరు వెస్ట్ నుంచి, 2024లో సత్తెనపల్లి నుంచి విజయం సాధించడం ఆయన పట్ల ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనం. పరిశ్రమలు, రవాణా, గృహనిర్మాణం, వ్యవసాయం వంటి కీలక శాఖల్లో మంత్రిగా ఆయన తనదైన ముద్ర వేశారు.

**రఘురామకృష్ణంరాజు (డిప్యూటీ స్పీకర్):** ప్రతి ఊరిలోనూ సొంత వర్గం, అభిమానులు కలిగిన అరుదైన నేత కన్నా లక్ష్మీనారాయణ. ఆయన రాజకీయ ప్రస్థానం మరెన్నో దశాబ్దాలు వెలుగుగొందాలి.

**నిమ్మల రామానాయుడు మంత్రి:** ఏ శాఖ బాధ్యతలు చేపట్టినా ప్రజలకు పరిపూర్ణ సేవలందించారు. వైఎస్సార్సీపీకి వ్యతిరేకంగా రాష్ట్రంలో కూటమి ఏర్పాటుకావడంలో ఆయన పాత్ర కూడా ఉంది.

**ప్రత్యేక ఆకర్షణగా సినీ నటుడు బ్రహ్మానందం సన్మానం :** ఈ వేడుకలో ప్రముఖ హాస్య నటుడు పద్మశ్రీ బ్రహ్మానందంపాల్గొనగా, నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ నా సొంత నియోజకవర్గమైన సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా గారి జన్మదినం మరియు 50 ఏళ్ల రాజకీయ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు.

**విద్యార్థి నేత నుంచి జాతీయ నాయకుడిగా..** 1973లో ఎన్ఎస్ యూఐ గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా ప్రారంభమైన కన్నా లక్ష్మీనారాయణ ప్రయాణం గుంటూరు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఐదు శాఖల మంత్రిగా, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా, ప్రస్తుతం టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడిగా మరియు సత్తెనపల్లి శాసనసభ్యుడిగా కొనసాగుతోంది. కన్నా లక్ష్మీనారాయణ మరిన్ని సంవత్సరాలు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని సభలో పాల్గొన్న పలువురు నేతలు, అభిమానులు ఆకాంక్షించారు.







# మహాదేవిగా కామాక్షి భాస్కర్ల సరికొత్త సాహసం

టాలీవుడ్ తెరపై ఇప్పుడు లేడీ ఓరియెంటెడ్ సినిమాల హవా జోరుగా సాగుతోంది. ఒకప్పుడు గ్లామర్ పాత్రలకే పరిమితమైన కథానాయికలు, ఇప్పుడు బలమైన కథలను తమ భుజాలపై మోస్తూ బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తున్నారు. అరుంధతి చిత్రంతో అనుష్క శెట్టి వేసిన బలమైన ముద్ర నుంచి, ఇటీవలి కాలంలో సమంత 'మా ఇంటి బంగారం', రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్', నివేదా థామస్ '35' వంటి వైవిధ్యమైన చిత్రాల వరకు మహిళా ప్రధాన కథలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. అయితే ఈ ట్రెండ్‌ను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఇప్పుడు మరో ప్రతిభావంతురాలైన నటి సిద్ధమయ్యారు. 'పొలిమేర' చిత్రాలతో నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న టెర్రిఫిక్ ఆర్టిస్ట్ కామాక్షి భాస్కర్ల, ప్రముఖ దర్శకుడు ఎం.ఎస్. రాజు దర్శకత్వంలో తెరకెక్కిన తాజా సంచలన చిత్రం 'అగధ' తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆగస్టు 14న ఈ సినిమా అత్యంత గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల 'మహాదేవి' అనే అత్యంత శక్తివంతమైన, విభిన్నమైన ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన 'అగధ' టీజర్, ట్రైలర్‌లు సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చాయి. ఇప్పటివరకు కామాక్షి చేసిన సినిమాలకు, పాత్రలకు పూర్తి భిన్నంగా ఈ చిత్రం ఉండబోతున్నట్లు స్పష్టమవుతోంది. కేవలం నటనకు మాత్రమే కాకుండా, కథలో ప్రాధాన్యమున్న యాక్షన్ సన్నివేశాల్లోనూ ఆమె స్వయంగా





నటించడం ఈ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచేసింది. ఒక మహిళా ప్రధాన కథాంశంతో వస్తున్న ఈ సినిమా కామాక్షి కెరీర్‌లో మైలురాయిగా నిలవడమే కాకుండా, టాలీవుడ్‌లో ఉమెన్ సెంట్రిక్ సినిమాల విజయ పరంపరను మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. విభిన్నమైన భావోద్వేగాలను పండిస్తూ, ఒక కొత్త సినిమాటిక్ అనుభూతిని పంచడానికి సిద్ధమైన 'అగధ' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. మహాదేవిగా కామాక్షి భాస్కర్ల అద్భుత నటనను చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## తారక్ లేకున్నా ఆగని 'డ్రాగన్' షూటింగ్..



టాలీవుడ్ అగ్ర కథనాయకుడు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'డ్రాగన్' షూటింగ్‌కు సంబంధించి ఒక లేటెస్ట్ అప్‌డేట్ వచ్చేసింది. ఇటీవలే ఎన్టీఆర్ సర్జరీ విజయవంతంగా పూర్తి కావడంతో, ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్ 3 నుంచి తిరిగి ప్రారంభం కానున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. భూజానికి జరిగిన సర్జరీ అనంతరం ఎన్టీఆర్ ప్రస్తుతం రెస్ట్ తీసుకుంటున్నప్పటికీ, సినిమా షూటింగ్‌లో ఎలాంటి బ్రేక్ ఉండకూడదని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 3 నుంచి మొదలయ్యే షెడ్యూల్‌లో టాకీ పార్ట్ తో పాటు చిన్ననాటి సన్నివేశాలను డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కించబోతున్నారు. తారక్‌కు సంబంధం లేని ఈ బ్యాలెన్స్ పోర్షన్‌ల షూటింగ్ పూర్తయిన తర్వాత, సెప్టెంబర్ మూడో వారం తర్వాత ఎన్టీఆర్ స్వయంగా షూటింగ్ సెట్స్‌లో జాయిన్ కాబోతున్నట్లు సమాచారం. మరోవైపు, ఎన్టీఆర్ గాయం కారణంగా ఈ సినిమా షూటింగ్ తాత్కాలికంగా నిలిచి పోయిందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలన్నీ పూర్తిగా అవాస్తమని తెలుస్తుంది. దీనిపై కూడా మేకర్స్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది.



## రజనీకాంత్‌తో నా మొదటి పరిచయం..

టాలీవుడ్, కోలీవుడ్ తార నటి శ్రియ శరణ్ సూపర్ స్టార్ రజనీకాంత్‌తో నటించిన 'శివాజీ: ది బాస్' సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. శ్రియ కెరీర్ లోనే అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అయితే ఈ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ఒక మధురమైన జ్ఞాపకాన్నిశ్రియ తాజాగా పంచుకున్నారు. దర్శకుడు శంకర్ తనకు ఆ అవకాశం ఇచ్చిన వైనం గురించి ఆమె మాట్లాడుతూ..ఒకరోజు శంకర్ సర్ నాకు ఫోన్ చేసి, 'ఒక సినిమా ఉంది, అందులో పనిచేస్తావా?' అని అడిగారు. నేను సరేనని చెప్పాను, ఆయన 'సరే' అన్నారు. నేను అక్కడికి వెళ్లేసరికి చాలా మంది ప్రముఖులు వచ్చారు. ఎ.ఆర్. రెహమాన్ సర్, రజనీకాంత్ సర్ వచ్చారు. అప్పుడు నేను శంకర్ గారిని చూసి, 'ఇది కచ్చితంగా చాలా పెద్ద సినిమా అయి ఉంటుంది' అనుకున్నాను, ఎందుకంటే అక్కడ అంత పెద్ద వాళ్ళంతా గుమిగూడారు. అప్పుడు ఆయన నన్ను చూసి, 'మీ కో-స్టార్ రజనీకాంత్ సర్‌ని కలవండి' అని చెప్పారు. దానికి నేను షాక్ అయ్యి 'అవునా... సరే!' అన్నాను. ఆ తర్వాత అక్కడ ఎ.ఆర్. రెహమాన్ సర్ ఉన్నారు, అలాగే సినిమాటోగ్రాఫర్ కే.వి. ఆనంద్ సర్ కూడా ఉన్నారు" అంటూ రజనీకాంత్‌తో తన మొదటి పరిచయ క్షణాలను శ్రియ ఎంతో సరదాగా గుర్తుచేసుకున్నారు.



బ్లాక్ డ్రెస్‌లో మైండ్ బ్లాక్ చేస్తున్న కృతిశెట్టి

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY SHAIK ABDUL GOUSE ALI, PRINTED AT USHASRI PRINTERS, 22-12-84, VOORAVARI STREET, LALAPET, GUNTUR DISTRICT. ANDHRAPRADESH.
PUBLISHED AT MAHANATI SAVITHRI ROAD, BESIDES SARADHA, GRANDHALAYAM, SATTENAPALLI-522403, GUNTUR DISTRICT. ANDHRAPRADESH. EDITOR: SHAIK ABDUL GOUSE ALI.